


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

బుధవారం మార్చి 20,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుఫాల్గుణ మాసం - శుక్ల పక్షంతిథి:ఏకాదశి తె4.07 వరకువారం:బుధవారం(సౌమ్యవాసరే) నక్షత్రం:పుష్యమి రా12.31 వరకుయోగం:అతిగండ రా7.04 వరకు కరణం:వణిజ మ3.35 వరకు తదుపరి భద్ర తె4.07 వరకువర్జ్యం:ఉ7.28 - 9.10దుర్ముహూర్తము:ఉ11.44 - 12.31అమృతకాలం:సా5.41 - 7.23రాహుకాలం:మ12.00 - 1.30యమగండ/కేతుకాలం:ఉ7.30 - 9.00

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 171 వైఎస్ఆర్/కడప బుధవారం 20 మార్చి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 171 YSR/KADAPA Wednesday, 20 March 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## మీవాళ్లు క్షేమంగా ఉన్నారు..త్వరలో తిరిగొస్తారు':

### బల్గేరియా అధ్యక్షుడికి మోదీ రిప్లై



దిల్లీ: మార్చి 19 (తరణం బ్యూరో)సోమాలియా సముద్రపు దొంగల చేతిలో హైజాక్‌కు గురైన ఓ వాణిజ్య ఓడను ను భారత నౌకాదళం రక్షించడంతో బల్గేరియా అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలియజేశారు.మాల్టా పతాకంపై వెళుతున్న నౌక)ను సముద్రపు దొంగలు గతేడాది డిసెంబరులో హైజాక్ చేశారు. ఇతర దేశాల నౌకలను దోచుకునేందుకు దానిని మదర్ షిప్‌గా ఉపయోగించే ప్రమాదం ఉందని భారత నేవీ గుర్తించింది. దానిని విడిపించేందుకు ఐఎన్‌ఎస్ కోల్‌కతా, ఐఎన్‌ఎస్ సుభద్రలతోపాటు సీ గార్డియన్ డ్రోన్లను మోహరించింది. ఆపరేషన్‌లో భాగంగా మన తీరానికి దాదాపు 2600 కిలోమీటర్ల దూరంలో వాయుసేన తన 'సీ-17' రవాణా విమానం ద్వారా రెండు చిన్నపాటి యుద్ధ బోట్లను కచ్చితమైన ప్రదేశంలో జారవిడిచింది. మార్కోస్ కమాండోలూ కిందికి దిగి.. దొంగల ఆటకట్టించారు. మొత్తం 17 మంది బందీలను విడిపించి.. 35 మంది సముద్రపు దొంగలను అదుపులోకి తీసుకున్నారు. నౌక సిబ్బందిలో ఏడుగురు బల్గేరియా జాతీయులు ఉన్నారు.దీనిపై ఇప్పటికే ఆ దేశ విదేశాంగమంత్రి మారియా గాబ్రియెల్ కృతజ్ఞతలు చెప్పగా.. తాజాగా అధ్యక్షుడు రుమెన్ రాదెవ్ స్పందించారు. "భారత నేవీ సాహసోపేత రెస్క్యూ ఆపరేషన్ విషయంలో ప్రధాని మోదీకి కృతజ్ఞతలు" అని పోస్టు పెట్టారు. "ఏడుగురు బల్గేరియా జాతీయులు సురక్షితంగా ఉన్నారు. త్వరలో తిరిగి స్వదేశానికి చేరుకుంటారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఉగ్రవాద కార్యకలాపాలు, హైజాకింగ్ వంటి చర్యల కట్టడికి మేం కట్టుబడి ఉన్నాం" అని మోదీ సమాధానం ఇచ్చారు. ఇప్పటికే "స్నేహితులు ఉన్నది అందుకే కదా"..మన విదేశాంగ మంత్రి జై శంకర్ కూడా బల్గేరియాకు భరోసానిచ్చిన విషయం తెలిసిందే.

## ఢిల్లీ పొల్యూషన్.. వరల్డ్‌లోనే టాప్ ర్యాంక్



ఢిల్లీ: మార్చి 19 (తరణం బ్యూరో)దేశ రాజధాని ఢిల్లీ ప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధాని నగరంగా అగ్రస్థానంలో నిలిచింది. ఈ విషయాన్ని స్విస్‌కు చెందిన ఐక్యూ ఎయిర్ అనే సంస్థ విడుదల చేసిన వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్ 2023లో వెల్లడించింది.ఈ సర్వేలో 2018 నుంచి వరుసగా నాలుగుసార్లు ఢిల్లీ అత్యంత కాలుష్య రాజధానిగా టాప్‌లో ఉంటూ వస్తోంది. 2022లో ఢిల్లీ పీఎం 2.5 లెవెల్స్ క్యూబిక్ మీటర్‌కు 89.1 మైక్రో గ్రాములు ఉండగా 2023లో ఇది 92.7 గ్రాములకు చేరింది.ఇక బీహార్‌లోని బెగుసరాయ్ పట్టణం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య పట్టణమని ఐక్యూ ఎయిర్ తెలిపింది. క్యూబిక్ మీటర్‌కు 54.4 మైక్రోగ్రాముల పీఎం 2.5 కాన్సంట్రేషన్‌తో ప్రపంచంలోనే మూడవ అత్యంత కాలుష్య దేశంగా బంగ్లాదేశ్, పాకిస్తాన్‌ల తర్వాత భారత్ ఉందని వెల్లడించింది. ఐక్యూ ఎయిర్ కాలుష్య దేశాల ర్యాంకుల్లో 2022లో భారత్ ర్యాంకు 8గా ఉండగా 2023లో 3వ ర్యాంకుకు ఎగబాకింది. దీనిపై పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సీఎం జగన్ బస్సు యాత్ర.. ప్రొద్దుటూరులో తొలి బహిరంగ సభ




గుంటూరు: మార్చి 19 (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల హడావుడి మొదలైంది. వైఎస్సార్‌సీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి సిద్ధం అయ్యారు.ఈ నెల 27వ తేదీ నుంచి మేమంతా సిద్ధం పేరుతో తొలి విడత ఎన్నికల ప్రచారంలో పాల్గొనబోతున్నారని.. రాయలసీమ నుంచే యాత్ర ప్రారంభిస్తారని పార్టీ వర్గాలు ధృవీకరించాయి ఇప్పుడు.బస్సు యాత్ర ప్రారంభానికి ముందు.. ఇడుపులపాయలో వైఎస్సార్ ఘాట్‌ను సీఎం జగన్ సందర్శిస్తారు. దివంతగత మహానేత వైఎస్సార్‌కు నివాళులర్పించిన అనంతరం అక్కడి నుంచి బస్సు యాత్రను మొదలుపెడతారు. మేమంతా సిద్ధం యాత్ర ద్వారా సీఎం జగన్ పులివెందుల, కమలాపురం నియోజకవర్గాల మీదుగా ప్రొద్దుటూరుకు చేరుకుంటారు. ప్రొద్దుటూరులోనే తొలి బహిరంగ సభ ఉండనుంది. కడప పార్లమెంట్ స్థానం పరిధి నుంచి లక్ష మంది ఈ సభకు హాజరు కావొచ్చని వైఎస్సార్‌సీపీ అంచనా వేస్తోంది.ఇక.. ఆ మరుసటి రోజు అంటే 28న నంద్యాల, 29న కర్నూలు, 30న హిందూపురం పార్లమెంటరీ స్థానాల పరిధిలో మేమంతా బస్సు యాత్ర కొనసాగనుందనివైఎస్సార్‌సీపీవర్గాలు వెల్లడించాయి. అలాగే సిద్ధం సభలు జరిగిన చోట్ల.. బస్సు యాత్ర, బహిరంగ సభలు ఉండవని స్పష్టం చేసింది.పూర్తి రూట్ మ్యాప్, సీఎం జగన్ ఎన్నికల ప్రచారం షెడ్యూల్‌ను ఇవాళ సాయంత్రం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించబోయే మీడియా సమావేశంలో సీనియర్ నేతలు స్పష్టత ఇవ్వనున్నారు. ఇంకోపక్క బస్సు యాత్ర ప్రకటన నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. యాత్రలో హుషారుగా పాల్గొనేందుకు మేమంతా సిద్ధం అంటూ సోషల్ మీడియా వేదికగా మద్దతు ప్రకటిస్తున్నారంతా.

## 25 గ్యారంటీల మేనిఫెస్టోకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం



ఢిల్లీ: మార్చి 19 (తరణం బ్యూరో)రానున్న లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. మూడున్నర గంటలకుపైగా ఈ సమావేశంలో మేనిఫెస్టోపై చర్చించారు.మొత్తం 25 గ్యారంటీల అమలుకు సీడబ్ల్యూసీ ఆమోదం తెలిపింది. 'పాంచ్ న్యాయ్' పేరుతో అయిదు అంశాలతో మొత్తం 25 గ్యారంటీల మేనిఫెస్టోను ఖరారు చేశారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు కీలక నేతలు హాజరయ్యారు. తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు సైతం సాయంత్రం పాల్గొన్నారు. రైతులు, మహిళలు, యువత, బలహీన వర్గాలే లక్ష్యంగా 'భాగిదారీ న్యాయ్'(భాగస్వామ్య న్యాయం), 'కిసాన్ న్యాయ్', 'నారీ న్యాయ్', 'శ్రామిక్ న్యాయ్','యువ న్యాయ్' పేరిట హామీలను ప్రకటించిన విషయం తెలిసిందే.పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం, రైతులకు వడ్డీలేని రుణాలు, ప్రస్తుతం కేంద్రం అందిస్తున్న సాయం పెంపు, యువత కోసం 30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రభుత్వ లేక ప్రైవేట్ రంగంలో 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ప్రతి డిప్లొమా లేక డిగ్రీ హోల్డర్‌కు అప్రెంటిస్ షిప్ శిక్షణకు రూ.లక్ష సాయం, 30 ఏళ్లలోపు యువత స్టార్టప్‌లకు నిధులు సమకూర్చడానికి రూ.5,000 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు, పేపర్ లీకేజీల నివారణకు ప్రత్యేక చట్టం, మహిళల కోసం నిరుపేద కుటుంబంలోని ఒక మహిళకు ఏడాదికి రూ.లక్ష సాయం వంటి 25 హామీలపై చర్చించి తుది నిర్ణయం తీసుకున్నారు.

## ఈసారైనా గెలిచేనా, ప్రధాని మోదీ హోరు...

### బీజేపీ జోరు



తిరువనంతపురం : మార్చి 19 (తరణం బ్యూరో)కేరళ రాష్ట్రం పాలక్కాడ్‌లో ప్రధాని మోదీ రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో బీజేపీ అభిమానులు, మద్దతు దారులు భారీ ఎత్తున తరలించారు.ఈ రోడ్ షోలో బీజేపీ పాలక్కాడ్ లోక్‌సభ అభ్యర్థి సీ కృష్ణకుమార్, పొన్నాని నియోజకవర్గం లోక్‌సభ అభ్యర్థి నివేదత సుబ్రమణియన్‌లు సైతం ప్రధాని వెంటే ఉన్నారు. బీజేపీ ఆశలు నెరవేరేనాకేరళ బీజేపీ ఆశలు పెట్టుకున్న లోక్‌సభ స్థానాల్లో పాలక్కాడ్ ఒకటి. 2019లో లోక్ సభ ఎన్నికల్లో పాలక్కాడ్ నుంచి పోటీ చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీ.కృష్ణకుమార్‌కు 21 శాతానికి పైగా ఓట్లు వచ్చాయి. ఇది 2014లో సాధించిన ఓట్ల కంటే ఆరు శాతం ఎక్కువ. ఇదే స్థానం నుంచి 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 'మెట్రో మ్యాన్' ఇ. శ్రీధరన్ బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చారు. కానీ గెలవలేకపోయారు. 2016లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శోభా సురేంద్రన్‌కు ఓటమి తప్పలేదు. మోదీ హోరో..బీజేపీ జోరుకానీ ఈ సారి లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పాలక్కాడ్ ప[illegible]జలు బీజేపీకి పట్టం కడతారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రన్ అన్నారు. మోదీ పర్యటనకు ప్రజల నుంచి వచ్చిన ఆదరణ కేరళలో బీజేపీకి విశ్వాసాన్ని పెంచిందని తెలిపారు. ఈ సందర్భంగా మోదీ మరోమారు ఎన్నికల ప్రచారానికి కేరళకు వస్తారని ఆయన పేర్కొన్నారు.ఐరోసారి పర్యటనజనవరి నుండి మోదీ ఐదోసారి కేరళ పర్యటిస్తున్నారు. ప్రధాని వరుస పర్యటనలతో కేరళలో లోక్‌సభ ఎంపీలు లేని బీజేపీ ఈసారి 'రెండంకెల'

## కోర్టు ధిక్కారం.. బాబా రాందేవ్‌కు సుప్రీంకోర్టు నోటీసులు..



ఢిల్లీ: మార్చి 19 (తరణం బ్యూరో)ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబాకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను ధిక్కరించినందుకు తమ ఎదుట స్వయంగా హాజరు కావాలని ఆదేశించింది.ఇందుకు రెండు వారాల గడువు విధించింది. పతంజలి ఆయుర్వేదం ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రకటనలు(యాడ్స్)జారీ చేసిన క్రమంలో కోర్టు ధిక్కార నోటీసుపై స్పందించడంలో విఫలమైనట్లు కోర్టు తెలిపింది.పతంజలి తప్పుదోవ పట్టించే ప్రకటనలను ప్రసారం చేస్తుందంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్‌లు హిమా కోహ్లీ, అమానుల్లాతో కూడిన ద్విసభ ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. ఈ మేరకు రామ్‌దేవ్‌పై సుప్రీం తీవ్ర స్థాయిలో మండిపడింది. గతంలో ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఈ కేసులో స్పందన రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. రామ్‌దేవ్‌కు కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేయడమే కాకుండా.. కోర్టు ధిక్కారానికి సంబంధించి ఆయనపై ఎందుకు చర్యలు చేపట్టకూడదో వివరించాలని కోరింది.విచారణ సందర్భంగా బాబా రామ్‌దేవ్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని కోర్టు ధిక్కార నోటీసుపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించింది. తమ క్లయింట్ అయిన రామ్‌దేవ్ బాబాను కోర్టుకు హాజరు కావాలని కోరింది. రామ్‌దేవ్‌తోపాటు పతాంజలి ఆయుర్వేదిక్ ఎండీ ఆచార్య బాలకృష్ణను కూడా కోర్టుకు హాజరు కావాలని తెలిపింది. ఈ కేసులో బాబా రామ్‌దేవ్‌ను పార్టీగా చేర్చవద్దని రోహత్గీ చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. ఇద్దరినీ కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. కేసు విచారణను వాయిదా వేయబోమని కూడా తెలిపింది.కాగా ఫిబ్రవరి 27న రక్తపోటు, మధుమేహం, కీళ్లనొప్పులు, ఉబ్బసం, ఊబకాయం వంటి ఇతర వ్యాధులకు సంబంధించి పతంజలి ఆయుర్వేదం అందించే మందులపై ప్రకటనలను ప్రచురించకుండా సుప్రీంకోర్టు నిషేధించింది. ఈ మేరకు పతంజలి ఆయుర్వేద్ ఎంపీ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణకు ధిక్కార నోటీసు జారీ చేసింది. అయినా పతంజలి కౌంటర్ దాఖలు చేయలేదు. ఈ నేపథ్యంలోనే సుప్రీం సీరియస్‌గా వ్యవహరించింది.

## రష్యాకు కొత్త రాయబారి.. నియమించిన కేంద్రం



ఢిల్లీ: మార్చి 19 (తరణం బ్యూరో)విదేశీ వ్యవహారాల్లో నిపుణుడైన ఇండియన్ ఫారెన్ సర్వీస్(ఐఎఫ్ఎస్) అధికారి వినయ్‌కుమార్‌ను రష్యా రాయబారిగా కేంద్ర ప్రభుత్వం నియమించింది.ఈ మేరకు మంగళవారం(మార్చ్ 19) విదేశీ వ్యవహారాల శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన వినయ్‌కుమార్ 2021 నుంచి మయన్మార్‌లలో భారత రాయబారిగా విధులు నిర్వహించారు.ప్రస్తుతం రష్యా రాయబారిగా పనిచేస్తున్న పవన్‌కుమార్ ఇటీవలే విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శిగా నియమితులయ్యారు. సాధారణంగా మాస్కో, వాషింగ్టన్, లండన్, టోక్యో, కాన్‌బెర్రా నగరాలు భారత ఐఎఫ్ఎస్ అధికారులకు కీలక పోస్టింగ్‌లుగా భావిస్తారు. ప్రస్తుత పరిస్థితుల్లో మిత్ర దేశం రష్యాతో సంబంధాలు మరింత మెరుగుపరిచుకునేందుకు అనుభవజ్ఞుడైన వినయ్‌కుమార్‌ను నియమించినట్లు చెబుతున్నారు.

## ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్ హరి నారాయణన్





నెల్లూరు మార్చి 19(తరణం బ్యూరో )జిల్లాకు కొత్తగా వచ్చిన ఈవీఎంలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పరిశీలించారు. మంగళవారం ఉదయం స్థానిక ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్ వద్ద జిల్లాకు కొత్తగా చేరిన కంట్రోల్ యూనిట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలను పూర్తిస్థాయిలో పోలింగ్ కు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా చూడాలని బెల్ ఇంజనీర్లకు సూచించారు. కలెక్టర్ వెంట ఈవీఎంల నోడల్ అధికారి పద్మా దేవి, ఆర్డీవో మలోల, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియాలో పొలిటికల్ ప్రకటనలకోసం ఎం.సి.ఎం సి అనుమతి తప్పనిసరి.

### సోషల్ మీడియాలో పై గట్టి నిఘా..
### కలెక్టర్ హరి నారాయణన్






నెల్లూరు మార్చి 19(తరణం బ్యూరో )ప్రసార మాధ్యమాలలో ప్రచురితమయ్యే పెయిడ్ న్యూస్ నిసితంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ఎంసీఎంసీ సభ్యులకు సూచించారు. సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న ఎం. సి. ఎం.సి కమిటీ మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సందర్శించి దిశా నిర్దేశం చేశారు. ఎం సి ఎం సి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఈ సారి పెయిడ్ న్యూస్,సోషల్ మీడియా పై గట్టి నిఘా వుంచిందని అందువల్ల ఎం సి ఎం సి కమిటీ అప్రమత్తంగా ఉండి పెయిడ్ న్యూస్ ను పర్యవేక్షించాలన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసార అనుమతి కోసం వచ్చే పొలిటికల్ అడ్వర్టైజ్మెంట్లను ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఉన్నాయో లేదో పరిశీలించి ప్రీ సర్టిఫికేషన్ చేయాలన్నారు. సర్టిఫికేషన్ కోసం వచ్చే ధరకాస్తులను వరుస క్రమం ప్రకారం అనుమతి మంజూరు చేయాలన్నారు.అందుకనుగుణంగా రిజిస్టర్ లు నిర్వ హించాలాన్నారు. ఎం సి ఎం సి అనుమతి లేకుండా ప్రసారం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని మీడియా సెంటర్లో అందుబాటులో వుంచి మీడియా కు సమయానికి అందజేయా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి పి.నాగసాయి సూరి, డిఐపిఆర్ఓ కే.సదారావు సీనియర్ పాత్రికేయులు వి. నరసింహులు, సోషల్ మీడియా ప్రతినిధి ఎస్. విక్రమ్ అహ్మద్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ కరణం శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీలో చేరిక



(అనకాపల్లి.మార్చి19,తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పరిచయ కార్యక్రమానికి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ విచ్చేసిన సందర్భంగా సీనియర్ ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమాని మాజీ కౌన్సిలర్ గాంధీ బొమ్మ మరిడిమాంబ అధ్యక్షులు బాపూజీ సేవా సంఘం అధ్యక్షులు వివిధ స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వాహకులు కరణం శ్రీనివాసరావు పార్లమెంటల్ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాకు రామకృష్ణ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ పట్టణ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు కుప్పిలి జగన్ కోశాధికారి పొలిమేర నాయుడు పట్టణ బాలకృష్ణ ఫ్యాన్స్ కార్యదర్శి దూలం ప్రసాద్ తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# జిల్లాలో కనీసం మద్దతు ధరతో జొన్న..

### మొక్కజొన్న సేకరణకు
### నేటి నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం..
### రైతులు సీఎం యాప్ లో నమోదు చేసుకోవాలి..
### జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్



నెల్లూరు మార్చి 19( తరణం బ్యూరో )జిల్లావ్యాప్తంగా నేటి నుంచి జొన్న, మొక్కజొన్న సేకరణకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు మేరకు జొన్న పంట ఒక క్వింటాకు రూ.3180, మొక్కజొన్న పంట క్వింటాకు రూ. 2090 కనీస మద్దతు ధరగా ప్రకటించినట్లు తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో మార్కెట్ ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువ ఉన్నచో మార్క్ ఫెడ్ ద్వారా జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జొన్న, మొక్కజొన్న సాగుచేసిన రైతులందరూ నేటి నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు సీఎం యాప్ లో గాని, రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి గాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ డిఎం పవన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలి...

### -మేము సిద్ధం మా బూతు సిద్ధం కార్యక్రమంలో
### జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి




సిద్దవటం మార్చి 18 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి కార్యకర్తలు,నాయకులు,గృహ సారథులు,కన్వీనర్లు కృషి చేయాలని ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మాధవరం-1 గ్రామపంచాయతీలోని కనకదుర్గ కళ్యాణ మండపంలో మేము సిద్ధం మా బూతు సిద్ధం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గతంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా ఆరు వందల హామీలు మేనిఫెస్టోలో అమలుపరిచి నామమాత్రం గానే అమలుపరిచారన్నారు.వైసీపీ ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల వాగ్దానాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నూటికి నూరు శాతం చేసిన పార్టీ వైసీపీ పార్టీఏ అన్నారు.భారత దేశ చరిత్రలో ఆంధ్ర రాష్ట్రంలో ఎన్ని సంక్షేమ పథకాలను అందించిన ముఖ్యమంత్రి ఒకే ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డియే అన్నారు.నవరత్నాల పేరిట పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు.మళ్లీ నవరత్నాల అందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసే దిశగా అందరూ చూడాలన్నారు.అనంతరం గృహ సాధరులకు బూతు కన్వీనర్లకు మేము సిద్ధం,బూతు సిద్ధానికి సంబంధించి కిట్లను పంపిణీ చేశారు.వైఎస్ఆర్సిపి స్టేట్ మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి,గిడ్డంగుల శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి,జడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, ఒంటిమిట్ట మండల కన్వీనర్ గజ్జల శ్రీనివాసులు రెడ్డి,మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి,వైస్ ఎంపీపీ నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు,సర్పంచులు, జెసిఎస్ కన్వీనర్లు గృహ సారథులు,వైసిపి నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెజార్టీ పెంచేలా పనిచేయాలి..

### 24,న దక్షిణంలో మన ఎన్నికల ప్రచారం ప్రారంభం
### ..సమన్వయ కమిటీ సమావేశంలో
### ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్



(విశాఖపట్నం.మార్చి19, తరణం ప్రతినిధి)దక్షణంలో వైసీపీ జెండా ఎగరడవేయడం ఖాయమైనప్పటకి,ఓటింగ్ శాతం పెంచి మెజార్టీ తీసుకువచ్చేలా పనిచేయాలనిఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు.తనతో పాటు బొత్స ఝాన్సీ ఎంపీ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు బహుమతిగా అందజేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం 33,34,35,36 మరియు 39,వ వార్డుల కార్పొరేటర్లు,అధ్యక్షులు,బూత్ ప్రెసిడెంట్లు సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పలు సూచనలు చేస్తూ లీడర్షిప్ శక్తిని పెంచాలని,తటస్థంగా ఉన్నవారి ఇంటికి వెళ్లి కలిసి మాట్లాడాలన్నారు.దక్షిణంలో సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో కోట్లాది రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమమం అందించామన్నారు. సుపరిపాలన ప్రజలలోకి తీసుకువెళ్లి,ప్రతిపక్షాల కుట్రాలను తిప్పి కొట్టాలన్నారు. చంద్రబాబు,పవన్ లని నమ్మే ప్రసక్తే లేదని,మూడు పార్టీలే కాదు 30 పార్టీలు కలిసి వచ్చిన జగన్ గెలుపును ఆపలేరన్నారు.దక్షిణంలో మనకి స్ట్రాంగ్ నాయకత్వం ఉందన్నారు.సమన్వయంతో పనిచేసి ఎంపీ,ఎమ్మెల్యే గెలుపునకు మంచి మెజార్టీ తీసుకురావాలన్నారు.నూటికి నూరు శాతం డోర్ టు డోర్ వెళ్లి ప్రజలను కలిసి వివరించాలన్నారు.అలాగే ఈ ఆదివారం పూర్ణ మార్కెట్ దుర్గాలమ్మవారి గుడి నుండి ఉదయం 9 గంటలకు ప్రచారం ప్రారంభిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పై వార్డుల నాయకులు,దక్షిణ నియోజకవర్గం నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు




ఒంటిమిట్ట మార్చి 19 తరణం విలేఖరి కడప జిల్లా ఒంటిమిట్ట మండల పరిధిలోని మూడు పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి జి వెంకటసుబ్బయ్య తెలిపారు. ఆయన మంగళవారం ఒంటిమిట్టలో మాట్లాడుతూ మంగళవారం నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 133 మంది విద్యార్థులకు గాను ఐదు మంది విద్యార్థులు , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్త మాధవరం లో 207 మంది విద్యార్థులకు గాను 6 మంది విద్యార్థులు, ఎస్ బి ఆర్ ఎస్ జూనియర్ కళాశాల లో 150 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ సౌకర్యము, త్రాగునీటి సౌకర్యము, పరీక్షలు రాయడానికి అనవుగా బల్లలు ఏర్పాటు చేశారని అన్నారు. మండల పరిధిలోని మూడు పరీక్ష కేంద్రాలలో ప్రతి కేంద్రంలోనూ సిట్టింగ్ స్వాడ్ ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్త మాధవరం పాఠశాలను మంగళవారం ఫ్లేయింగ్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారని తెలిపారు. ఒంటిమిట్ట మండల ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారని అన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయడం జరిగిందని, పరీక్షలు సజావుగా జరుగుటకు పోలీస్ సిబ్బంది సహకరిస్తున్నారని వారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని ఆయన అన్నారు.

20.03_Thur-Tharanam 1-8.qxd 3/19/2024 8:23 PM Page 3



# వాహనాలను ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు..

నెల్లూరు మార్చి 19(తరణం బ్యూరో )త్వరలో జరగబోవు ఎన్నికల నేపధ్యంలో విలువైన వస్తువులు కానీ,పెద్ద మొత్తంలో నగదు కానీ తీసుకెళ్ళకూడదని ఎన్ని కల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి బాల సుబ్రమణ్యం తెలిపారు. సైదాపురంలోని రాపూరు రోడ్డు కూడలి ప్రాంతంలో అధికారులు వాహనాలు నిలిపి తనిఖీలు చేపట్టారు.ఎన్నికల నగరా మోగడంతో ఎన్నికల అధికారులు అప్రమత్తమయ్యారు.. ఎన్నికల నిబంధనలను తూచ తప్పకుండా పాటించేందుకు సిద్దమయ్యారు. ప్రతి మండలానికి అధికారులను నియమించారు. ఈ క్రమంలో బాగంగా సైదాపురం సమీపంలోని రాపూరు రోడ్డు కూడలి ప్రాంతంలో ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. గూడూరు నుండి రాపూరు, పొదలకూరు మార్గాల్లో రాకపోకలు సాగించే వాహనాలను నిలిపి కుణ్ణంగా పరిశీలించారు. నగదు,విలువైన వస్తువులున్నాయో.. లేదో పరిశీలించి వివరాలు అడిగారు. ఈ సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ అదికారి బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ... ఎన్నికల నేపధ్యంలో 50 వేల రూపాయలకు మించి వెంట తీసుకెళ్ళరాదన్నారు. అంతే కాకుండా పది వేల రూపాయలకు పైగా విలువ చేసే బంగారు, వెండి, ఇతర వస్తువులున్నా..కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఒకవేళ వస్తువులు, నగదు ఉంటే అందుకు సంబంధించిన బిల్లులు



వంటి వివరాలు తప్పక ఉండాలన్నారు. నిబంధనలు అతిక్రమించి నగదు తీసుకెళుతూ పట్టుబడితే తహసిల్దార్, ఎస్ఐ లకు బైండోవర్ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ తనిఖీల్లో మరో అధికారి సాయి,తదితరులు ఉన్నారు.

# వై సి పి నుండి టిడిపిలోకిచేరిక



కడప, చిన్న చౌక్, మార్చి-19-(తరణం విలేఖరి)-సోమవారం ద్వారకా నగర్ లోని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ కార్యాలయంలో కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవిరెడ్డి సమక్షంలో కడప నగరంకుచెందిన వైసిపి విద్యార్థివిభాగం ముఖ్యనాయకులు సి.మహేష్, సిద్ధార్థ్, వరుణ్, ఉదయ్, విశ్వతేజ, కిరణ్ తదితరులు తెలుగుదేశంపార్టీ విద్యార్థివిభాగం టీఎన్ఎస్ఎఫ్ లో చేరారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి మాసాపేట శివ, జిల్లానాయకులు లోకేష్ వారికి స్వాగతంపలికి టిఎన్ఎస్ఎఫ్ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ జగన్ తుగ్లక్ నిర్ణయాలవల్ల విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మరి ముఖ్యంగా కడప నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిచి వైసిపి నేతల అవినీతి అరాచకాలకు స్వస్తి చెప్పాలన్నారు. విద్యార్థి యువకులలో చైతన్యంనింపి తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషిచేస్తామని తెలిపారు.

# పచ్చని చెట్లను నరికి వేస్తుండడం పై సబ్ డిఎఫ్ఓ కు పిర్యాదు.

## మదనపల్లె టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్.

మదనపల్లె మార్చి 19, (బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణంలో పచ్చని చెట్లను రాత్రికి రాత్రే నరికి వేస్తుండడం మరియు చెట్ల కొమ్మలను సైతం నిర్దాక్షిణ్యంగా తొలగిస్తూ ఉండటం పైన చర్యలు తీసుకొని ప్రజల్లో పచ్చదన్నాన్ని పెంపొందించి చెట్లు ని కాపాడటం పైన విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన పెంచాలని అభ్యర్థిస్తూ మదనపల్లె టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు మరియు కార్యవర్గ సభ్యులు ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయంలో సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎన్. శ్రీనివాసులు కు మరియు మదన్మోహన్ రెడ్డి కి మంగళవారం వినతి పత్రాలు అందజేయడం జరిగినది. దీనిపై వారు సానుకూలంగా స్పందిస్తూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని తెలియజేశినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పచ్చదనానికి కేంద్ర బిందువుగా ఉన్న మదనపల్లి పట్టణంలో రోజురోజుకు పచ్చదనం హరించుకోవడం పైన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్ని నేపథ్యంలో వేసవిలో ఎండల తీవ్రత మరింత సమస్య సమస్యాత్మకంగా మారుతోందని కావున చెట్ల సంరక్షణ పచ్చ దనాన్ని పెంపొందించడం పై ప్రజల్లో అవగాహన తీసుకు రావాలని కోరామన్నారు.



మరోవైపు అడవులకు నిప్పు, పర్యావరణానికి ముప్పు అని ప్రజలు ఈ విషయాలను గ్రహించి భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, టీ.ఎస్.ఎ. కృష్ణమూర్తి, ఎస్. రెడ్డప్ప రెడ్డి, ఆడిటర్ రామచంద్ర రావు, పాల్గొన్నారు.

# పేదవారి ఆకలి,సహానం రంజాన్ పరమార్ధం

## -రంజాన్ కిట్లు పంపిణి సంధర్భంగా ఆప్ కి ఆవాజ్ రాష్ట్రకార్యదర్శి మక్బూల్ భాష.




కడప, చిన్న చౌక్, మార్చి-19-(తరణం విలేఖరి)-మానవతామూర్తి ఒకదాత ఇచ్చిన సహాయంతో రంజాన్ తోఫా కిట్లను ఆప్ కి ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఆ కమిటీ రాష్ట్రకార్యదర్శి మక్బూల్ బాషా నగరంలోని పలు పేదముస్లింలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రతిఒక్కరూ ఆరాధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చాలామంది నిత్యావసర సరుకుల సేకరణకే ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అటువంటి వారికి కొంత ఉపశమనం కలిగించేలా తాము 12 కిలోల బియ్యం, గోధుమపిండి, నూనె, రవ్వ, చక్కర,పసుపు, ధనియాలపొడి, మిర్చిపొడి, చింతపండు, సేమియాలు, బాదంపప్పు, కాజు, నెయ్యితో కూడిన కిట్టును అందజేస్తున్నామన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన 30 మందికి కిట్లు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ కి ఆవాజ్ కమిటీ నగరఅధ్యక్షులు ఆబిద్ హుస్సేన్, నగర మహిళ కన్వీనర్ హామీదా ఖానం, కరిమున్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి

## - పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారి మఠం, మార్చి 19(తరణం విలేఖరి) : ఒక్కసారి అవకాశం ఇవ్వండి... నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో మండలంలో అనేక అభివృద్ధి పనులు చేశానని, రాబోయే ఎన్నికల్లో మీ మద్దతు నాకు తెలియజేయాలని.. మీ దీవెనలతో బ్రహ్మంగారి మఠం మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని టీటీడీ మాజీ చైర్మన్, మైదుకూరు తెదేపా ఎమ్మెల్యే



అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కొత్తూరు మరియు పాతూరు తదితర గ్రామాల్లో పుట్టా సుధాకర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రానున్నది తెదేపా ప్రభుత్వమేనని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి వివేకానంద రెడ్డి, జనసేన మల్హోత్రా, మిల్లు శ్రీను, సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, నాగిపోగు గంగయ్య, పట్టాభి, వినోద్, నరసింహ గౌడ్, బాలా గౌడ్ తో సహా తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు మరియు ఓటరు నమోదుపై అవగాహన పై ర్యాలీ.

## అనీబెసెంట్ సర్కిల్ నందు మానవహారం.

మదనపల్లె మార్చి 19, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ఎన్నికలు మరియు ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీని స్థానిక మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆర్డీఓ హరిప్రసాద్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి మదనపల్లి ఆర్డీఓ హరిప్రసాద్, తహశీల్దార్ రమాదేవి, మునిసిపల్ కమిషనర్ ప్రమీల, ఎంపిడిఓ భాను ప్రసాద్, సీడీపీఓ సుజాత, వన్ టౌన్ సీఐ వల్లి బషు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, మెప్మా ఏపీఎం, సిబ్బంది హాజరయ్యారు. అదేవిధంగా బిఎల్వోలు, సూపర్వైజర్స్, సచివాలయ సిబ్బంది, ఎలక్షన్ నోడల్ ఆఫీసర్, ఐసిడిఎస్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఎలక్షన్ సెక్టోరియల్ ఆఫీసర్స్, ఎంఎంసీ డ్యూటీ ఆఫీసర్స్ సంయుక్తంగా ఓటర్ నమోదు అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. అలాగే అనీబెసెంట్ సర్కిల్ నందు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఎంతో విలువైనదన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలన్నారు. అనంతరం మండల మహిళా సమాఖ్య భవన్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపిడిఓ భానుప్రసాద్ మాట్లాడుతూ ఏపీఎం, ఎంఎంఎస్ ఛైర్మన్, సెక్రెటరీ, కోశాధికారిల ఆధ్వర్యములో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఓటరు నమోదు, ఓటు




హక్కు వినియోగంపై అవగాహన కల్పించి, చైతన్య పర్చడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమ, నిబంధనలను అందరూ తప్పక పాటించాలన్నారు.

# టిడిపి అభ్యర్థి షాజహాన్ బాషా ని కలసి సన్మానం.

## రాజంపేట పార్లమెంట్ బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు దుర్గ ప్రసాద్.



మదనపల్లె మార్చి 19, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ని రాజంపేట పార్లమెంట్ టిడిపి బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు దుర్గ ప్రసాద్ (ముంబై దుర్గా ) కలసి దుస్సాలువ, పుష్ప గుచ్చం తో సన్మానించారు. మంగళవారం స్థానిక ఉమ్మడి పార్టీ ల అభ్యర్థి అయిన షాజహాన్ బాషా నివాసం వద్ద బెస్త సాధికార కమిటీ సభ్యులు తో వెళ్లి కలిశారు. త్వరలో జరిగే శాసన సభ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల విజయానికి సంపూర్ణ మద్దతూ ప్రకటించారు. బెస్త సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బెస్త కులస్తులు వెంకటేష్, భాస్కర్, మల్లయ్య, రమణ, మల్లికార్జున, భరత్, జయ కుమార్, అశోక్, వెంకట నారాయణ లు పాల్గొన్నారు.

# భార్య హత్య కేసులో భర్తకు రిమాండ్

లక్కిరెడ్డిపల్లి మార్చ్ 19 తరణం విలేఖరికట్టుకున్న భార్యపై అనుమానం పెంచుకొని హత్య చేసిన కేసులో భర్తను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు లక్కిరెడ్డిపల్లి సిఐ జీవన్ గంగనాథ్ బాబు మంగళవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారుమండలంలోని కుర్నూతల బొమ్మేపల్లి గ్రామానికి చెందిన బొమ్మేపల్లి యోగానంద రెడ్డి భార్యాభర్తలు తరచూ గొడవపడే వారిని భార్యపై అనుమానం పెంచుకొని ఆదివారం తెల్లవారుజామున చున్నీతో గొంతు బిగించి హత్య చేశాడని నిందితుడని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్టు సీఐ జీవన్ గంగనాథ్ బాబు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై విష్ణువర్ధన్ కోర్ట్ కానిస్టేబుల్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు



# ఎన్నికలకు పోలీసు సన్నద్ధం

## జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్



కడప మార్చి 19(తరణం క్రైమ్ రిపోర్టర్) ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు ఇటీవల ప్రారంభమైన యాంటీ-రయట్ డ్రిల్ శిక్షణముమ్మరంగా కొనసాగుతోంది. మంగళవారం సివిల్, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది నూతనోత్సాహంతో శిక్షణలో పాల్గొన్నారు. ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు శిక్షణను పరిశీలించి సిబ్బంది స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది స్పందిస్తూ జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ఆలోచనా విధానానికి తగ్గట్లుగా తాము మరింత మెరుగైన విధులు నిర్వర్తించేందుకు కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఎంతో ఉపయోగకరంగా ఉందని, తమలో ఎలాంటి కఠిన పరిస్థితులనైనా ఎదుర్కోగలమనే ధీమాను పెంపొందించిందని జిల్లా ఎస్.పి కృతజ్ఞతలు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గించే, విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను ఉక్కుపాదంతో అణచి వేసేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సంఘ విద్రోహక శక్తుల వెన్నులో వణుకు పుట్టించేలా తాము సమర్ధవంతంగా విధులు నిర్వర్తించేలా కీలకంగా పనిచేస్తుందన్నారు. ఇలాంటి కోర్సు వల్ల తామంతా సమష్టిగా ఉన్నామన్న ధైర్యాన్నిస్తుందని వారు పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా గ్యాస్ గన్ తో గ్యాస్ షెల్ వినియోగంచే విధానం, వజ్ర వాహన వినియోగం, లాఠీ డ్రిల్ తదితర అంశాలపై తర్ఫీదు ఇచ్చారు. కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్.పి మురళీధర్, ఆర్.ఐ లు ఆనంద్, వీరేష్, శివరాముడు, టైటాస్, ఆర్.ఎస్.ఐ లు, ఏ.ఆర్, సివిల్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించండి



బ్రహ్మంగారి మఠం, మార్చి 19(తరణం విలేఖరి) : మండల కేంద్రంలోని కక్కయ్యనగర్, పోలేరమ్మ నగర్ లో తాగునీటి, వీధిలైట్లు సమస్యలు పరిష్కరించాలని మంగళవారం గ్రామస్తులతో వార్డు మెంబర్ వజ్రాల బ్రహ్మయ్య కలిసి నిరసన వ్యక్తం చేశారు. అధికారులకు విన్నవించిన పరిష్కారం లభించలేదన్నారు. నాలుగు రోడ్ల సర్కిల్ వద్ద భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కుళాయిలు తొలగించడంతో త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో హెల్త్ ప్రొవైడర్ల వివరాలు నమోదు తప్పనిసరి.

## డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య



రాయచోటి మార్చి19 తరణం ప్రతినిధి ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో హెల్త్ ప్రొవైడర్ల వివరాలు నమోదు తప్పనిసరి అని డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య అన్నారు.జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు ,క్లినిక్స్ ,ల్యాబ్లు, స్కానింగ్ సెంటర్స్, డెంటల్ మరియు ఆప్తల్మిక్ క్లినిక్స్, ఫిషియోథెరపి సెంటర్స్ మొదలగు కేంద్రాలలో సేవలు అందించు వైద్యులు, స్టాఫ్ నర్సులు,ఇతర సాంకేతిక నిపుణులు యొక్క వివరాలను, "ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ "కార్యక్రమంలో భాగంగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ కొండయ్య గారు తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకొని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వివరాలను, వెబ్ సైట్లలో తప్పనిసరిగా, వ్యక్తిగత స్టాఫ్ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

https////hprid.abdm.gov.in మ
https////facilitye.abdm.gov.in

# మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి లక్ష్మణ్ ల జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం





అన్నమయ్య మార్చ్ 19( తరణం బ్యూరో)తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం రోజు అన్నమయ్యా జిల్లా రాయచోటి పట్టణములోని శ్రీ దీపా బ్లడ్ బ్యాంక్ లో ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ బ్లడ్ ప్రమోటర్ సయ్యద్ మైనుద్దీన్,పదిలం శివ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదానం శిబిరం నందు మండిపల్లి సోదరులు మండిపల్లె లక్ష్మణ్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం రక్తదానము చేస్తున్నాము అంటే మరో ముగ్గురు ప్రాణాలు కాపాడిన వారు అవ్వుతాము రక్తదానం చేయడంఇది వరకు పోల్చుకుంటే ఇప్పుడు చాలా మంది యువకులు రక్తదానం చెయ్యడానికి ముందుకు వస్తాన్నారు అన్నారు అలాగే ఇంత మంది యువకులు భారీ ఎత్తున యువకులు రక్తదానం చెయ్యడానికి ముందుకు రావడం చాలా సంతోష దగ్గ విషయం మన్నారు అలాగే గొప్పవిషయమన్నారు.రక్తదానం చేయడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు,క్యాన్సర్ కొలెస్ట్రాల్ వంటివి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఎన్నో సర్వేల ద్వారా తెలిసిందని,ప్రతి ఒక్కరూ రక్తదానకి ముందుకు రావాలని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు.ఇంత గా రక్తదానం చేస్తున్న కూడా రక్త కొరత చాలా త్రివరంగా ఉంది అనంతరం ఆయన రక్తదానము చేసిన వారికి మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సర్టిఫికెట్స్,హాట్ బాక్సులను కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్, బిందు రెడ్డి, జయరామ్ రెడ్డి, శివా రెడ్డి, దేవా, చిన్న, పదిలం శివా, కొండా రెడ్డి, నంద యాదవ్, మద్దిరాల అనిల్, మండిపల్లె కుటుంబ అభిమానులు మరియు రక్తదాతలు,రక్తనిది సిబ్బంది పాల్గొన్నారు

# మదనపల్లె టిడిపి అభ్యర్థి సుడిగాలి పర్యటన.

## నాయకులను ప్రముఖులను కలవడంపై ప్రత్యేక శ్రద్ధ. టిడిపి కి నూతన జవసత్వాలు వచ్చాయంటున్న పార్టీ శ్రేణులు.

మదనపల్లె మార్చి 19, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి షాజహాన్ బాషా సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మంగళవారం మదనపల్లె పట్టణం మరియు నియోజక వర్గం లో పలువురు నాయకులను, ప్రముఖులను కలుసు కొవడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.దింతో నియోజక వర్గం లో టిడిపి కి నూతన జవసత్వాలు వచ్చాయని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. ఇందులో భాగంగా తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు షాజహాన్ భాష నంది వాటర్ మనీ ని మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలవడం జరిగింది. మదనపల్లి పట్టణం నీరు గట్టు వారి పల్లి నందు వైఎస్సార్సీపీ నాయకులు బండి మనోహర్ ను మర్యాద పూర్వకంగా వారి నివాసం లో షాజహాన్ భాష కలిశారు. పుట్టినరోజు సందర్భంగా బండి మనోహర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. అలాగే చీకిల బైలు సర్పంచ్ ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష కలవడం జరిగింది. ఇదే వరుసలో మదనపల్లి పట్టణం సత్సంగ్ ఫౌండేషన్ అధ్యక్షులు ముంతాజ్ అలీ ని మర్యాద పూర్వకంగా అయన నివాసం నందు కలిశారు. అదే విధంగా తెలుగుదేశం నాయకులు జయరాం నాయుడు ను మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు ను మదనపల్లి నియోజక వర్గ అభ్యర్థి షాజహాన్ భాషా కోరడం జరిగింది.మదనపల్లి మండలం చిప్పిలి నందు కురువంక పంచాయతీ సర్పంచ్ చలపతి ని మర్యాద పూర్వకంగా అయన నివాసం లో కలిశారు షాజహాన్ భాష. కాగా టిడిపి నాయకులు పెరవల్లి నవీన్ టిడిపి జనసేన బిజెపి పార్టీల



ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాషా ను మర్యాద పూర్వకంగా వారి ఇంటి వద్ద కలసి దుస్సాలువ పుష్ప గుచ్ఛం తో సన్మానించారు. అలాగే ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీ అందించే విధంగా పనిచేస్తామని పేర్కొన్నారు. అలాగే వలసపల్లి సర్పంచ్ సరస్వతమ్మ మృతి కి నివాళు లు అర్పించడం తో పాటు ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని షాజహాన్ భాష ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు షంషీర్, పఠాన్ ఖాదర్ ఖాన్, జంగాల వెంకటరమణ,నాదెళ్ల శివ, కత్తి లక్ష్మన్న, నవీన్ చౌదరి లు పాల్గొన్నారు.

# "ప్రజాగళం" సభ భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలి...

## గూడూరు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి సునీల్ కుమార్

నెల్లూరు మార్చి 19(తరణం బ్యూరో )దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరి పేట బొప్పాడి ప్రజాగళం సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నాతాధికారుల పై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలి. మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణం లో టీడీపీ పార్టీ కార్యాలయం లో మీడియా తో మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ.. దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ చిలకలూరిపేట లో ప్రజాగళం సభ భద్రతలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు.అన్నారు.లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతం అన్నారు.బీజేపీ, టీడీపీ, జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో నభవిష్యత్ అన్నట్టు విజయవంతమైంది.మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాదిమంది సభకు రాలేకపోయారు.ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి, దోపిడీలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని గారు స్పష్టం చేశారు.ఏపీ ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరి సభ ద్వారా తెలుస్తోందని, ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపునిచారు.ఆరోగ్య శ్రీ సహా అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తున్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటోందని ప్రధాని మంత్రి మోదీ తెలిపారు.లక్షలాదిమంది ప్రజలు హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది.ప్రధానమంత్రి సభలో క్రౌడ్ మేనేజ్ మెంట్ బాధ్యత ఎవరిది. అధికారులను ఏర్పాటుచేసి, జనాన్ని నియంత్రించాల్సిన బాధ్యత సీనియర్ పోలీసుఅధికారులకు లేదా మరి ఎందుకు నిర్లక్ష్యం వహించారో తెరాల్సి ఉంది.ప్రధాని




మంత్రి భద్రత, జనం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పోలీసులు ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోలేదో చీఫ్ ఎలక్షన్ కమిషన్ సమగ్ర విచారణ చేయాలి.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారు.బైండోవర్ కేసు మీద పిలిచి ఆడవారిని కించపరిచే విదముగా మాట్లాడటం అధికారిగా మీకు మంచి పద్ధతి కాదు, ఇంకో అధికారి ఫోన్లు చేసి వైసీపీ కి ఎన్ని పడుతాయి, టీడీపీ కి ఎన్ని పడుతాయి అని మాట్లాడుతున్నారు, ఇది మంచి పద్ధతి కాదు అధికారులుగా మీరు మీ విధులు నిర్వర్తించాలి,అలా కాకుండా మీరు వ్యతిరేకంగా చేస్తున్నారు. కాబట్టి మీ మీద ఎలక్షన్ కమిషన్ కి ఫిర్యాదు చేస్తున్నాం. తరువాత మీరే ఇబ్బంది పడాల్సి వస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,కార్యదర్శి నెలబల్లి బాస్కర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్ల రాజు, పల్లంపర్తి మధు రెడ్డి,తాతపూడి ఇస్రాయెల్ కుమార్, ఎండీ అబ్దుల్ రహీం, గుంపర్ల చిన్నారావు,కస్తూరి గురవయ్య,బెజవాడ రమేష్,కుమ్మూరు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్స్ చోరీ చేసే నేరస్తుల అరెస్ట్.

## 8 లక్షలు విలువైన 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.

మదనపల్లె మార్చి 19, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మోటార్ సైకిల్స్ చోరీ చేసే నేరస్తుల అరెస్ట్ చేసి వారి నుండి 8 లక్షలు విలువైన 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని మదనపల్లె సబ్ డివిజనల్ అధికారి జి. ప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మదనపల్లె టూ టౌన్ పోలీస్ స్టేషన్నందు అన్నమయ్య జిల్లా ఎస్పి బి. కృష్ణారావు ఆదేశాల మేరకు మదనపల్లె టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ జి. యువరాజు కు అందిన సమాచారం మేరకు , మదనపల్లె 2 టౌన్ ఎస్ ఐ సి. వెంకట సుబ్బయ్య, మరియు సిబ్బంది కలిసి మంగళవారం మదనపల్లె పట్టణం కదిరి చిత్తూరు బై పాస్ రోడ్డు, ఇసుకనూతిపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఐదు మంద వ్యక్తులు వారు దొంగలించిన ఆరు మోటార్ సైకిల్స్ లను స్వాధీనము చేసుకొని అరెస్ట్ చేయడం జరిగిందని వెల్లడించారు. ఇందులో సయ్యద్ జావీద్ ( 20 )సం.లు, షేక్ ముజంబిల్ ( 19) సం.లు, పటాన్ ఇర్ఫాన్ ఖాన్,(20)సం.లు, కనుంపల్లె బాలు( 21 )సం లు ముద్దాయి లు గా వున్నారని పేర్కొన్నారు. వారి నుండి 6 మోటార్ సైకిల్స్ ను స్వాధీనం చేసుకోన్నట్లు వివరించారు.రాయల్ ఎంఫీల్డ్



బుల్లెట్ ఒకటి, స్ప్లెండర్ ప్లస్ 2, హొండా యాక్టీవ్ 1, హొండా డియో 2 ఉన్నాయని పేర్కొన్నారు.ఈ మోటార్ సైకిల్స్ లలో మదనపల్లె 2 టౌన్ పరిధిలో 2 కేసులు మరియు పలమనేరు టౌన్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమోదు చేయబడినట్లు చెప్పారు. ఈ కేసులో ప్రతిభ చూపిన ఎస్ ఐ సి. వెంకటసుబ్బయ్య, ఇనయతుల్లా, సిబ్బంది శంకర, ప్రసాద్,భద్రా నాయక్, శివ, రెడ్డిశేఖర్ మరియు సిద్ధేశ్వర లను డీయస్పీ అభినందించారు.

# లైసెన్స్ ఆయుధాలను మార్చి 23, 2024 లోగా సరెండర్ చేయాలి

## సైబరాబాద్ కమీషనర్..అవినాష్ మహంతి



శేరిలింగంపల్లి, మార్చి 19 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిధిలో ఆయుధాల చట్టం 1959లోని సెక్షన్ 21 ప్రకారం లభించిన అధికారాలను ఉపయోగించి, ప్రజల సభకు (లోక్‌సభ) సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, లైసెన్సింగ్ అథారిటీ అవినాష్ మొహంతి ప్రశాంతతను కాపాడేందుకు మే13, 2024న నిర్వహించనున్న 2024, సైబరాబాద్ పరిధిలో నివసిస్తున్న ఆయుధాల లైసెన్సులు కలిగిన వారందరూ తమ ఆయుధాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లలో లేదా అధీకృత ఆయుధ డీలర్‌ల వద్ద మార్చి23, 2024లోపు డిపాజిట్ చేయాలి, సంబంధిత పోలీస్ స్టేషన్‌లకు సమాచారం అందించాలి. పై ఆదేశాలను పాటించడంలో విఫలమైతే, చట్టంలోని తగిన నిబంధనల ప్రకారం చర్య తీసుకోబడును. అలా డిపాజిట్ చేసిన ఆయుధాలను లైసెన్స్ హోల్డర్‌లు ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత లేదా జూన్ 07, 2024 తర్వాత తిరిగి తీసుకోవచ్చు, పై ఉత్తర్వుల నుండి మినహాయింపు కోరే వారు గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జిల్లా ఆయుధ స్క్రీనింగ్ కమిటీకి దరఖాస్తు చేయాలి ఎమ్.రవి చంద్రారెడ్డి,ఏడిసిపి (అడ్మిన్),ఫోన్ నెంబర్ 9490617206 సంప్రదించగరు.

# ఎన్నికల కోడ్ లోబ్యాంకు లావాదేవీలపై అధికారులకు ఆదేశాలు

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




నిర్మల్ మార్చ్ 19(తరణం బ్యూరో)ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నగదు లావాదేవీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నిబంధనలు, అధిక మొత్తం నగదు లావాదేవీలపై బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు. 50 వేల కంటే ఎక్కువ మొత్తంలో ఆర్థిక లావాదేవీలు జరుపుతున్న ఖాతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతి రోజు బ్యాంకుల వారీగా లావాదేవీల రిపోర్టులను అందజేయాలని సూచించారు. ఏప్రిల్ 18 నుండి అభ్యర్థులు నామినేషన్ ధాఖలు చేయనున్నందున వారికీ నూతన బ్యాంకు ఖాతాలను తెరవాలని అన్నారు. అనంతరం బ్యాంకు లావాదేవీలు, క్యూ ఆర్ కోడ్ వంటి అంశాలపై ఈడీఎం నదీమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎల్.డి.ఎం చంద్రశేఖర్, వివిధ బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణుల సంక్షేమనికి కాంగ్రెస్ పార్టీ కృషి..జగదీశ్వర్ గౌడ్

## బ్రాహ్మణుల సంఘం అధ్యక్షులు



శేరిలింగంపల్లి, మార్చి 19 (తరణం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాయిబ్రాహ్మణుల ఆత్మగౌరవం పెంపొందించే విధంగా అనేక నిర్ణయాలు తీసుకుంటుందని, నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయి బ్రాహ్మణుల సంఘం అధ్యక్షులు రవి కుమార్ నాయి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు జగదీశ్వర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి సంఘం కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రవికుమార్ నాయి, ఉపాధ్యక్షులు సాయిలునాయి, జనరల్ సెక్రెటరీ రవీందర్ నాయి, దశరథ్ నాయి, భాస్కర్ నాయి, బిక్షపతి నాయి, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ ల పరిశీలన మండల పంచాయతీ అధికారి చిక్యాల రత్నాకర్ రావు




ఖానాపూర్ మార్చ్ 19(తరణం బ్యూరో) ఖానాపూర్ మండలంలోని వివిధ పోలింగ్ బూత్లను పెంబి మండల పరిషత్ పంచాయతీ అధికారి చిక్యాల రత్నాకర్ రావు మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్తు మరుగుదొడ్లు ఇతరత్ల సౌకర్యాలను పరిశీలించారు మండలంలోని గోసంపల్లి పాత ఎల్లాపూర్ దిలవార్ పూర్ గ్రామాల్లో పోలింగ్ బూత్ నెంబర్ 187 ,88,89, 90 ,91 ,94 లను సందర్శించారు పాతెల్లాపూర్ బూత్పరిషన్లో హెచ్ఎం రమాదేవి ఉపాధ్యాయులు సుదర్శన్, కిషన్ మూర్తిలు పాల్గొన్నారు

# వాహనాలు తనిఖీ చేసిన ఎమ్మార్వో మామిడి శివరాజ్




ఖానాపూర్ మార్చ్ 19(తరణం బ్యూరో) ఖానాపూర్ మండలంలోని బోధనకుర్తి మెయిన్ రోడ్ లో వాహనాలను మంగళవారం స్థానిక ఎమ్మార్వో మామిడి శివరాజ్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఖానాపూర్ నుండి జగిత్యాల జిల్లా వైపు వెళ్తున్న పలుకారులను పరిశీలించి నగదు డబ్బు గాని ఇతరత్రా సామాగ్రి తరలిస్తున్నారేమోనని అనుమానంతో ఎన్నికల దృశ్య తనిఖీ చేశామన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం రాజేశ్వర్ మండల పరిషత్ సిబ్బంది శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# బీసీలు అన్ని రంగాలలో ఎదగాలి, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అండగా ఉంటుంది

## -ఇంచార్జి..జగదీష్ గౌడ్
## -చైర్మన్..జిర్రిపాటి జేపాల్



శేరిలింగంపల్లి, మార్చి 19 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎంబిసి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికయిన జేరిపేటి జైపాల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతుందని, మన సీఎం రేవంత్ రెడ్డి అన్ని కులాలకు, మతాలకు సామాన్యాయం చేస్తున్నారని, ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ తీసుకువస్తామని, కాంగ్రెస్ జెండాను నిలుపుతామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంబిసి చైర్మన్ మాట్లాడుతూ.. బీసీల డెవలప్మెంట్ కోసం అహర్నిశలు కృషి చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్, టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, కనకమామిడి నరందేర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ ఎం.తిరుపతి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు పి.దినేష్ రాజ్, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాప్పక నాగమణి యాదగిరి, పాండు, వెంకన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

## కొండాపూర్ డివిజన్ బిఆర్ఎస్ మహిళ నాయకురాలు



శేరిలింగంపల్లి, మార్చి 19 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ బాబా ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్, టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎం.తిరుపతి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు పి.దినేష్ రాజ్, నాయకులు మనెపల్లి సాంబశివరావు, పల్లపు సురేందర్, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాప్పక యాదగిరి, ప్రభాకర్, గోపాల్, నర్సింహ రాజు, కిరణ్, జగదీశ్, గోపాల్ నాయక్, మహిళలు అస్మా,రిజ్వాన, షేనాసా, సమీరా, సలమ, ఆశ[illegible]ం, అసరా, తస్లీమ్, మీనా, సారా, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై ఈడి ప్రకటన విడుదల



శేరిలింగంపల్లి, మార్చి 19 (తరణం ప్రతినిధి):ఢిల్లీ భారాస ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ప్రకటన విడుదల చేసింది. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఈ నెల15న ఆమెను అరెస్టు చేసినట్లు పేర్కొంది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు ఏడు రోజుల కస్టడీకి అనుమతించగా..ఈ నెల 23వ తేదీ వరకు కస్టడీకి తీసుకున్నట్లు ఈడీ తెలిపింది.మార్చి15న కవిత ఇంట్లో సోదాలు నిర్వహించాం. ఆ సమయంలో ఆమె బంధువులు, అనుచరులు మా విధులకు ఆటంకం కలిగించారు. ఆప్ నేతలతో కలిసి కవిత అక్రమాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియాతో కలిసి కుట్ర పన్నారు.హో2021-22 ఏడాదిలో మద్యం కుంభకోణానికి పాల్పడ్డారు. మద్యం పాలసీని నిబంధనలకు విరుద్ధంగా రూపొందించారు. హోల్‌సేల్ డీలర్ల నుంచి వచ్చిన డబ్బును వాటాలుగా పంచుకున్నారు.హోమ్ ఆద్మీ పార్టీకి కవిత వంద కోట్లు చెల్లించారు.హోఈ కేసులో ఇప్పటి వరకు హైదరాబాద్, చెన్నై, ముంబయి సహా 245 ప్రాంతాలలో సోదాలు చేశాం. మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్, విజయ్ నాయర్‌తో పాటు మొత్తం 15 మందిని అరెస్టు చేశాం. 128.79 కోట్ల నగదు సీజ్ చేశాం అని పేర్కొన్నారు. కేసులో ఒక నేరాభి యోగపత్రం, ఐదు అనుబంధ పత్రాలు దాఖలు చేసినట్లు తెలిపిన ఈడీ..ఇంకా లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించింది.

# నిర్మల్ జిల్లా పోలీస్ సిబ్బందికి గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ.



నిర్మల్ మార్చ్ 19(తరణం బ్యూరో)నిర్మల్ జిల్లా పోలీస్ సిబ్బందికి వారం రోజులపాటు గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బంది శారీరక దారుఢ్యం కోసం, మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా కోసం ఈ ట్రైనింగ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎస్పీ అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలు మెలకువలు నేర్చుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, చెక్ పోస్ట్ ల వద్ద డ్యూటీలు, వాహనాల ముమ్మర తనిఖీ, ఇతర పోలీస్ సంబంధిత విధుల నిర్వహణకు ఈ శిక్షణ ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగా రెడ్డి డి ఎస్ పి ప్రవీణ్ కుమార్ ఎస్ బి ఇన్స్పెక్టర్, ఆర్.ఐ లు రామ్ నిరంజన్, శైలందర్, రామ కృష్ణ మరియు ఆర్ఎస్సై లు వినోద్ , సాయి కృష్ణ, రాజ శేఖర్ మరియు పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృశ్య సమర్థవంతమైన విధులు నిర్వహించాలని ఎస్పి జానకి సిబ్బంది కోరారు

# దర్యాప్తు సంస్థ కోర్టుకు ధిక్కరణకు పాల్పడింది

## సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఎమ్మెల్సీ కవిత



శేరిలింగంపల్లి, మార్చి 19 (తరణం ప్రతినిధి):సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ జరుగుతుండగానే తనను అరెస్టు చేశారని, దర్యాప్తు సంస్థ కోర్టుకు ధిక్కరణకు పాల్పడిందని ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దర్యాప్తు సంస్థపై తగిన చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేశారు. గతంలో విచారణ సందర్భంగా సమన్లు జారీచేయబోమని కోర్టుకు చెపి అక్రమంగా తనను అరెస్టు చేశారని అందులో పేర్కొన్నారు. ఈ మేరకు కవిత తరఫు న్యాయవాది మోహిత్ రావు సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆన్ లైన్లో పిటిషన్ వేశారు. కాగా, ఆదివారం ఎమ్మెల్సీ కవితను ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో విచారించారు. విచారణ సందర్భంగా ఈడీ అధికారులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇచ్చినట్టు సమాచారం, విచారణను అధికారులు వీడియో రికార్డు చేసినట్టు తెలిసింది. విచారణ అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్రావు, ఆమె భర్త అనిల్, న్యాయవాది మొహిత్ రావు కవితను కలిశారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం చెప్తూనే తనపై మోపిన అభియో గాలన్నీ అభియోగాలుగానే మిగిలిపోతాయని, తాను కడిగిన ముత్యంలా బయటికొస్తానని ఆమె వారితో పేర్కొన్నట్టు సమాచారం. కాగా, సోమవారం ఎమ్మెల్సీ కవిత సమీప బంధువులు, ఆమె వ్యక్తిగత సిబ్బంది కొందరు ఆమెను కలిసారు.

# ఎన్నికల కోడ్ లో పంచాయతీ బిల్డింగ్ కు భూమి పూజ

ఖానాపూర్ మార్చ్ 19(తరణం బ్యూరో) పార్లమెంట్ ఎన్నికల దృశ్య ఎన్నికల కోడ్ కొద్ది రోజుల క్రితమే విడుదలైన ఖానాపూర్ మండలంలోని బీర్ నంది గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ . స్పెషల్ ఆఫీసర్ చేసినట్లు తెలిసింది ఎన్నికల కోడ్ విస్మరించి పనులు ఎలా నిర్వహించవచ్చని పలువురు ప్రశ్నిస్తున్నారు దీనిపై సంబంధిత అధికారులను ప్రశ్నించగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ప్రభుత్వపరంగా చేయరాదని తెలిపారు నిధులు కాలం చెల్లుతాయని నిబంధనలకు వ్యతిరేకంగా చేసినట్లు తెలిసింది

# గొల్ల కురుమల సమస్యలపై ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వినతి పత్రం

## అందజేసిన..బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మార్చి 19 (తరణం ప్రతినిది):యాద్రాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కలిసి గొల్ల కురుమల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షులు కొమ్ము అశోక్ యాదవ్, రాష్ట్ర ముఖ్య సలహాదారు బేరి రామచందర్ యాదవ్ లు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే కు గత ప్రభుత్వం గొర్ల కాపరులకు గొర్రెల పంపిణీ చేస్తున్నట్టు వారితో డీడీలు కట్టించుకుని మోసం చేసింది. గొర్రెల పంపిణీ చేస్తారని గొల్ల కురుమలు అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని 43,750 గత ప్రభుత్వానికి డీడీలు కట్టగా ఆ ప్రభుత్వం వారి జీవితాలను చిన్నాభిన్నం చేసింది. రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలని లేనియెడల సదరు గొర్రెల కాపరులకు నగదు బదిలీ చేయాలని మీ ప్రభుత్వం ద్వారా న్యాయం చేయాలని తెలియజేసారు. చదువుకున్న గొల్ల కురుమ యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగాలు కల్పించాలని, మినీ పాల డైరీ ఫారములు మంజూరు చేయాలని, జీవనోపాధి కొరకు 75 శాతం సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ విషయం గత అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది తొందరగా గొర్రెల స్కీం నగదు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది అని అన్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ మంత్రులు పార్టీ పెద్దలను కలిసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది అని అన్నారు. హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదవ్ ని యాదాద్రిలో తన సగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారి బేరి రామచంద్ర యాదవ్ యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి బడ్జెట్లో గొల్ల కురుమలకు ఐదు వేల కోట్లు కేటాయించాలని డీడీలు కట్టిన గొర్రెల కాపరుల కు వెంటనే గొర్రెల పంపిణీ చేయాలని, సొసైటీల ద్వారా నగదు బదిలీ చేయాలని పలు సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. మంచిర్యాల జిల్లాలో శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాలని పునర్దరించాలని నట్టల మందులు సీజనల్ వ్యాక్సిన్లు పెంచాలని రెండో విడత గొర్రెల పంపిణీ త్వరగా చేయాలని కోరారు. గొల్ల కురుమల సమస్యలపై సానుకూలంగా స్పందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సోదరులు, యాదవ సంఘం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, శేరిలింగంపల్లి యాదవ్ సంఘము కార్యదర్శి వై శ్రీనివాస్ యాదవ్, మధు యాదవ్, వెంకటేష్ యాదవ్, రాజు యాదవ్, కృష్ణ యాదవ్, సుదర్శన్ యాదవ్, జంగయ్య యాదవ్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ చెడ్డీ గ్యాంగ్ చోరీపై కీలక అప్డేట్



శేరిలింగంపల్లి, మార్చి 19 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ స్కూల్లో చెడ్డీ గ్యాంగ్ శనివారం మార్చి 16న రాత్రి చోరీకి పాల్పడిన సంగతి తెలిసిందే, బ్లాక్ చెడ్డీలు ధరించి మారణాయుధాలతో ప్రవేశించిన అగంతకులు స్కూల్లో పాఠశాల 1 కార్యాలయంలోని కౌంటర్లో ఉన్న 7.85 లక్షల నగదును దోచుకెళ్లారు. చోరీకి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడంతో నగర వాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో మియపూర్ సీఐ దుర్గ రామలింగ ప్రసాద్ మీడియా సమావేశంలో చెడ్డి గ్యాంగ్ అప్డేట్ సంబంధించి కీలక సూచనలు చేశారు. సీఐ దుర్గ రామలింగ ప్రసాద్ మాట్లాడుతూ..మార్చి16, 2024న ఓ స్కూల్లో అర్ధరాత్రి చోరీ జరిగిందని ఫిర్యాదు వచ్చింది. వారి వేషధారణ అంతా చెడ్డి గ్యాంగ్ ల ఉన్నారు. స్కూల్ లోని కౌంటర్లోకి చొరబడి 7 లక్షల 85 వేల నగదును దోచుకెళ్లారు. దొంగతనం దృశ్యాలు స్కూల్ లో ఉన్న సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. ఒంటిమీద బట్టలు లేకుండా చెడ్డీలతో దొంగలు వచ్చారు. మొత్తం ముగ్గురు దొంగలు చోరీకి పాల్పడ్డారు. సీసీటీవీ ఫుటేజీలనుపరిశీలించాం, స్కూలు యాజమాన్యంలో పనిచేసే వ్యక్తుల ప్రమేయం ఏమైనా ఉందా? అని కోణంలో విచారణ చేస్తున్నాం. నిందితుల కోసం మూడు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నాం. గతంలో చెడ్డీ గ్యాంగ్ ఈ ప్రాంతంలో చోరీలకు పాల్పడ్డారు. రానున్న రోజుల్లో సెలవులు ఉండడంతో మియాపూర్ ప్రాంత వాసులు మరింత అప్రమత్తంగా ఉండాలంటూ సీఐ పేర్కొన్నారు. తమ పరిసర ప్రాంతాలలో అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. కాగా హాఫీజ్ పేట వరల్డ్ వన్ ప్రైవేటు స్కూల్లో మార్చి 17 అర్ధరాత్రి దాటిన తర్వాత కొందరు దుండగులు చోరీకి యత్నించారు. చెడ్డీలు ధరించి, ముఖాలకు ముసుగు ధరించి మారణాయుధాలతో వచ్చారు. అనంతరం స్కూల్ కార్యాలయంలో ప్రవేశించి కౌంటర్లో ఉన్న 7లక్షల 85 లక్షల నగదును దోచుకెళ్లారు. ఇందుకు సంబంధించిన సీసీ కెమెరాలో రికార్డు అయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఎప్పుడో వదిలి వెళ్లిపోయారనుకున్న చెడ్డీ గ్యాంగ్ నగరంలో మళ్లీ ప్రత్యక్ష్యం కావాడంతో నగర వాసులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఆదివాసికే అదిలాబాద్ పార్లమెంటు సీట్ మొదటి వరుసలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్ మార్చ్ 19(తరణం బ్యూరో) రిజర్వ్ పార్లమెంట్ అదిలాబాద్ స్థానం ఆదివాసులకే కాంగ్రెస్ పార్టీ టికెట్ కట్టబెట్టనుందని విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసింది అయితే ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదివాసి ముద్దుబిడ్డ విద్యా వంతుడు పోరాట స్ఫూర్తి కల బొజ్జుక్ టికెట్ వరించను%శీ%దని ఆయనే మొదటి వరుసలో ఉన్నట్లు తెలుస్తోంది ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంలో ఏడు నియోజకవర్గాలు ఉండగా బోత్ బి ఆర్ ఎస్ ఎస్ టి ఆసిఫాబాద్ టిఆర్ఎస్ ఎస్టి కాగా ఖానాపూర్ ఎస్టి స్థానంలో బొజ్జుపటేల్ గెలుపొందారు నిర్మల్ ముధోల్ ఆదిలాబాద్ సిర్పూర్ నియోజకవర్గం బిజెపి కైవసం అయ్యాయి దీంతో ఆదిలాబాద్ పార్లమెంటు స్థానం కమలంకి కలిసి వస్తుందని పార్టీ నేతలు భరోసాతో ఉన్నారు ఇటీవల జరిగిన టికెట్ పరిమాణంలో సిట్టింగ్ ఎంపీ ఆదివాసి కి చెందిన సోయం బాపురాను తప్పించి బిఆర్ఎస్ కు చెందిన మాజీ ఎంపీ గడం నగేష్ ఆదివాసికి పార్టీలో చేర్చుకొని మరి టిక్కెట్ ఇచ్చారు దీంతో కమలంలో కలతలు రేగి గ్రూపులుగా మారాయి టికెట్ ఆశించిన సోయం బాపూరావు మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ఇతర నాయకులు సైతం బిజెపికి వ్యతిరేకంగా పనిచేయాలని తలంపుతో ఉండగా మరో బలమైన నాయకుడు మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ బిజెపి రెబల్ అభ్యర్థిగా పోటీలో ఉంటున్నట్లు ఆ వర్గాలు స్పష్టం చేశాయి ఇక టిఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే మాజీ ఎమ్మెల్యే అసిఫా బాదు కు చెందిన అత్రం సక్కు కు టికెట్ కేటాయించినట్లు ప్రకటించారు దీంతో బిజెపి టిఆర్ఎస్ గోండు ఆదివాసులకే టికెట్ కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ తరపున కూడా ఆదివాసి అభ్యర్థికే టికెట్ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడడం ఒక వంతు ఇందులో అధికంగా ఆదివాసులు పోటీగా ఉండడంతో ఒకరికి ఇస్తే ఒకరికితో పోరని భావించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిష్ఠానంతో చర్చించి తన శిష్యుడు ప్రస్తుత ఖానాపురం ఎమ్మెల్యే బొజ్జును రంగంలో దించుతూ, తెలుస్తున్న ,వైద్య రంగానికి చెందిన యువతి సుమలత సైతం కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డిని కలిసినట్లు వార్తలు వస్తున్న దృశ్య ఆమె కూడా ఆదివాసి కావడం వల్ల కొంత శాతం ఆమె పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది ఏది ఏమైనా యువకుడు ఉత్సాహవంతుడు పేద ఆదివాసి బిడ్డ బొజ్జునే అధిష్టానం బలపరుస్తున్నట్లు తెలుస్తుంది లంబాడాల్లో టికెట్ తమకే కేటాయించాలని ఆ వర్గం కూడా సీఎంపై ఒత్తడి తెస్తున్నట్లు తెలుస్తున్న టికెట్ లైన్లో ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ పోటీలో ఉన్నట్టు తెలిసిందిగెలుపు దిశగా అడుగులు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కఇదిలా ఉండగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి ధ్యేయంగా దత్తత తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు ఆదివాసులను అభివృద్ధిచేస్తానని హామీ ఇచ్చారు దీనికి తోడు బొజ్జు పటేల్ గెలవడం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఆదివాసి మంత్రి సీతక్కను ఇన్చార్జిగా ఉంచడం వల్ల అదిలాబాద్ పార్లమెంట్ స్థానం గెలుపే ధ్యేయంగా మార్చుకోవాలని భావిస్తున్నారు ముఖ్యమంత్రి కాకమునుపే టిపిసిసి అధ్యక్షులు హోదాలో అదిలాబాద్ జిల్లాలో పర్యటించి ఇంద్రవెల్లిలో సభ ఏర్పాటు చేసి ప్రచారాన్ని ప్రారంభించిన రేవంత్ ముఖ్యమంత్రి అయిన తర్వాత తిరిగి ఇంద్రవెల్లిలోనే సమావేశం ఏర్పాటు చేసి అమరవీరుల స్మృతి వనానికి శంకుస్థాపన చేయడం ఆదివాసి ఆరాధ్య దైవం కేశ్లాపూర్ నాగోబా ఆలయాన్ని సందర్శించి కోట్లాది రూపాయలు అభివృద్ధికి కేటాయించడం జరిగింది దీంతో ఏది ఏమైనా బిజెపి నాలుగు స్థానాలు పార్లమెంటులో గెలుచుకున్న అక్కడ కలిగిన అసమ్మతిని టికెట్ రాని నేతలను మచ్చిక చేసుకొని బొజ్జ గెలుపుకు పునాదులు వేయాలని ఇన్చార్జి మంత్రి సీతక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాచికలు కలుపుతున్నట్లు తెలుస్తోంది దీనికి తోడు మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి తో పాటు పలువురినీ పార్టీలో కలుపుకొని అదిలాబాద్ పార్లమెంటు స్థానం నిలుపుకోవడానికి శాయ శక్తుల కృషి చేస్తున్నట్టు విశ్వాస నియ వర్గాల ద్వారా తెలుస్తోంది ఈ దశలో ఆదివాసీలో ప్రచారంలో ఉండి విద్యావంతుడిగా ప్రస్తుతం ఖానాపూర్ ఎమ్మెల్యేగా బొజ్జోపటేల్కే అన్ని అర్హతలు ఉన్నాయని టికెట్ తనకే లభిస్తుందని తెలుస్తోంది రానున్న రోజుల్లో రాజకీయ సమీకరణలో ఈ స్థానం ఆదివాసికి చిక్కితే బొజ్జుకే టికెట్ ఖాయం కాగా చివరి దశలో ఏం కానుందో వేచి చూడాల్సిందే నని పలువురు భావిస్తున్నారు

# బాల్య వివాహాల వల్ల అనర్థాలు ఆన్లైన్ మోసాలకు దూరం,

## సిఐ సైధరావు




ఖానాపూర్ మార్చ్ 19(తరణం బ్యూరో) బాల్యవివాహాల వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని శారీరక రుగ్మతలతో పాటు మిడిమిడి జ్ఞానం వల్ల దాంపత్య జీవితం సాఫీగా జరగదని నిర్మల్ జిల్లా ఖానాపూర్ సిఐ సైదరావు అన్నారు మంగళవారం పట్టణంలోని జ్యోతిబాపూలే పాఠశాలలో పిల్లలకి బాల్యావిహాలు ఆన్లైన్ మోసాల పట్ల ఆడపిల్లల లకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎస్సై లింబాద్రి షీ టీం ఎస్సై సుమలత తో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బాల్యవివాహాలను ఎవరైనా ప్రేరేపించినట్లయితే శిక్షార్హులన్నారు పాఠశాలలో సైతం విద్యార్థినిలకు బాల్య వివాహ%శీ%వల్ల జరిగే అనర్థాలు తెలియజేయలని ఉపాధ్యాయులను కోరారు అలాగే ఆన్లైన్లో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఆన్లైన్లో ఆశను ఎరగవేసి డబ్బులు దోచుకుంటున్న వైనాన్ని రోజు చూస్తున్నామన్నారు ఈ మోసాలకు అడ్డుకట్ట వేయాలంటే విద్యార్థులు అవగాహన కలిగి పేరెంట్స్ కి తెలియచెప్పే విధంగా అనవసర మెసేజ్లకు స్పందించి లోన్లు ఇతరత్రా ఉచితంగా ఇస్తామంటూ చేస్తున్న ప్రకటన నమ్మకుండా ఉండాలని చెప్పారు ఆడపిల్లలు అనవసర ఆకర్షణకు లోనై అగత్యాలకు గురి అవుతున్నారని షి టీం ఎస్ ఐ సుమలత అన్నారు అపరిచిత యువకులతో స్నేహం చేయకూడదని సూచించారు శాంతి భద్రతల పరిరక్షణకు విద్యార్థులు పోలీసులను ఆశ్రయించాలని ఎస్సై జి లింబద్రి కోరారు ఆన్లైన్లో మోసాలకు పోలీస్ స్టేషన్లో నేరుగా సంప్రదించాలనీసిఐ సైదరావు కోరారు బరోసా కేంద్రం అధ్వర్యంలో కార్యక్రమం జరిగింది

# తల్లి బిడ్డల సంరక్షణె" పోషణ పక్వాడ్"

## -వేంపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని పి సునీత




వేంపల్లి మార్చి 19 (తరణం విలేకరి)తల్లి బిడ్డల సంరక్షణె లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం మార్చి 09 నుండి 23వ తేదీ వరకు పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వేంపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని పి సునీత అన్నారు.మంగళవారం నాడు చక్రాయపేట మండల పరిధిలోని అంగన్వాడీలతో కలసి పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దాదాపు 15 రోజులు పాటు జరుగు కార్యక్రమంలో గర్భని, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పోషకాహార రక్తహీనత ముర్రుపాలు తదితర వాటిపై అవగాహన కలిగించామని పిల్లలలో పోషకాహారం లోపం, పెరుగుదల పర్యవేక్షణ, పరిసరాల పరిశుభ్రత ,నీటి సంరక్షణ ,ఆకుకూరలు, కూరగాయలు, బెల్లం, ఖర్జూరం, రాగులు, పాలు, కోడిగుడ్లు తదితర వాటి ద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి నాగ సుభాషిని సిహెచ్ఓ వెంకట్రామిరెడ్డి అంగన్వాడి టీచర్లు తల్లులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 44 లో అక్రం నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

## జనం కోసం అధ్యక్షులు..కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



మియాపూర్ సర్వే నెం. 44, ప్రభుత్వ భూమిలో బి.ఆర్.ఎస్. కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నిర్మించిన బహుళ అంతస్తుల నిర్మాణానికి కార్పోరేటర్గా ఉండి ప్రభుత్వ భూమిలో ప్రజా ధనంతో అధికార దుర్వినియోగం చేసివేసుకున్న రోడ్డు- అక్రమ భవన నిర్మాణం.....

శేరిలింగంపలల్లి, మార్చి 19 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియపూర్ సర్వే నెంబర్ 44 ప్రభుత్వ భూమి, ఈ భూమి లో స్థానిక బిఆర్ఎస్ కార్పోరేటర్ ఉప్పపాటి శ్రీకాంత్ అక్రమంగా నిర్మిస్తున్నరు, అభివృద్ధి పేరు మీద భారీఎత్తున రోడ్డును వేయడం, నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, అలాగే సంబంధిత అధికారులను శిక్షించాలని జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి శేరిలింగంపల్లి తహశీల్దార్, జోనల్ కమీషనర్ గ్రేటర్ హైదరాబాద్ కు పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా కసిరెడ్డి మాట్లాడుతూ.. మియాపూర్ సర్వే నెంబర్ 44 రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూమి. ఈ ప్రభుత్వ భూమిలో స్థానిక బిఆర్ఎస్ కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ భారీ ఎత్తున ఉల్లంఘనలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడు. తాను దొంగదారిలో అధికారులను తప్పుదోవ పట్టించి భారీ ఇంటి నిర్మాణం, తన కార్పోరేటర్ పదవిని దుర్వినియోగం చేసి తన ఇంటికి లక్షలాది రూపాయల ప్రభుత్వ నిధులను వినియోగించి భారీ ఎత్తున రోడ్డు వేయించుకున్నాడు. అధికారులను మభ్య పెట్టి, తప్పుదారి పట్టించి, భయపెట్టి నిధులను వృధా చేసాడు. తన వ్యక్తిగత ప్రయోజనం కోసం ప్రభుత్వ భూమిలో తాను కట్టిన అక్రమ నిర్మాణానికి రోడ్డు వేయించుకోవడం అధికార దుర్వినియోగమే. కార్పోరేటర్ తో పాటు ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన అధికారులను గుర్తించి, సమగ్ర విచారణ జరిపించి ఖర్చు చేసిన నిధులను వారి నుంచి రికవరీ చేయాలని 'జనం కోసం' డిమాండ్ చేస్తున్నది. కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను అనర్హుడిగా ప్రకటించే విధంగా పై అధికారులకు సిఫార్సు చేయాలని ప్రజలు కోరుచున్నారు. సర్వే నెంబర్ 44 ప్రభుత్వ భూమి. కొంత మంది అడ్డదారిలో న్యాయ స్థానాలను తప్పుదారి పట్టించి, అధికారులను బెదిరించి, లొంగదీసుకొని కబ్జాలకు, అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారు. ఈ సర్వే నెంబర్ లో న్యాయస్థానంలో కాని, ప్రభుత్వంలో కాని శాశ్వత నిర్ణయం జరిగే వరకు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని 'జనం కోసం' అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రభుత్వన్నీ కోరుచున్నరు.

# కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచిత శిక్షణ తరగతులు.

అన్నమయ్య మార్చ్ 19( తరణం బ్యూరో)కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ (గర్ల్స్ ఐటిఐ కాలేజ్ ప్రక్కన, తిరుపతి రోడ్డు కడప) వారి ఆధ్వర్యంలో టైలరింగ్ (30 రోజులు), బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్ (30 రోజులు) లపై గ్రామీణ మహిళలకు ఈనెల 20 నుంచి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయస్సు కల గ్రామీణ నిరుద్యోగ మహిళలు, ఈ శిక్షణా కార్యక్రమాలకు అర్హులు. గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఈ శిక్షణా తరగతులలో ప్రాధాన్యత ఇవ్వబడును. దూరప్రాంతాల నుంచి వచ్చు వారికి ఉచిత వసతి మరియు భోజన సౌకర్యాలను కల్పించబడును. గ్రామీణ ప్రాంతాలలోని అర్హులైన నిరుద్యోగ మహిళలు ఈ ఉచిత శిక్షణ తరగతుల కొరకు తమ యొక్క ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డులతో కడప లో ఉన్న కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థకు వెళ్లి రిజిస్టర్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 9440905478, 9985606866 నంబర్లకు సంప్రదించగలరు.

# ప్రజల ఆశీస్సులతో మరోసారి జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి అవుతారు.

## మదనపల్లి వైసీపీ అభ్యర్థి నిసార్ అహ్మద్.




మదనపల్లె మార్చి 19, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభంజనం సృష్టిస్తుందని, తద్వారా జగన్మోహన్ రెడ్డి మరోసారి ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని మదనపల్లి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి నిసార్ అహ్మద్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఈశ్వరమ్మ కాలనీ వైస్ సర్పంచ్ అక్బర్ ఆహ్వానం మేరకు వారి స్వగృహంలో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఇందులో భాగంగా అక్బర్ కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు అనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.తన తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకొని ప్రజారంజకమైన పాలనను అందిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు నేరుగా ఇన్ని సంక్షేమ పథకాలు అందజేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. ఆయన చేసిన మంచిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు మరో అవకాశం కల్పించాలని, తద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు అందుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయ్ కుమార్,వైస్ చైర్మన్ నూర్ అజాం,కౌన్సిలర్ బీఏ ఖాజా,సర్పంచ్ కరుణాకర్ రెడ్డి,జెసిఎస్ కన్వీనర్ నాగరాజు,20వ వార్డు ఇంచార్జ్ వినుతా భాయి మరియు వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మదనపల్లి మండలం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వైఎస్ఆర్ కాలనీ సర్పంచ్ బండి మనోహర్ జన్మదిన వేడుకల్లో మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ పాల్గొన్నారు. మంగళవారం అయన స్వగృహం లో జరిగిన కార్యక్రమానికి హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కేక్ తినిపించి ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని అకాంక్షించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ సర్పంచ్ బండి మనోహర్ సేవలు స్థానిక ప్రజలకు ఎంతో అవసరం ఉందని అలాగే ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కరుణాకర్ రెడ్డి, జెడ్పిటిసి ఉదయ్ కుమార్, అంకి శెట్టిపల్లి సర్పంచ్ శరత్ రెడ్డి, అభిమానులు పాల్గొన్నారు.

# ముగిసిన బాల్ బ్యాడ్మింటన్ బాలికల శిక్షణా శిబిరం



రాజంపేట.మార్చి.19 (తరణం ప్రతినిధి)రాజంపేట బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 14వ తేది నుంచి 19వ తేది వరకు జరిగిన జె.ఎన్..టి.యుఏ అనంతపురం యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా జట్టుకు నిర్వహించిన శిక్షణా శిబిరం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు విజయం సాధించి జె.ఎన్.టియు యూనివర్సిటీకి, తమ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి నాగముని మాట్లాడుతూ ఈనెల 20వ తేది నుంచి 25వ తేది వరకు తమిళనాడులోని దిండిగల్ నందు నిర్వహించనున్న బాల్ బ్యాడ్మింటన్ క్రీడలలో తమ కళాశాల విద్యార్థినీలు పాల్గొననున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి నాగముని, పరిపాలన అధికారి నూకా సుబ్బారెడ్డి, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ ఎస్ సైఫుల్లా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఐటిఎస్ లో ఈఈఈ విభాగంలో వర్క్ షాప్



రాజంపేట.మార్చి.19 (తరణం ప్రతినిధి)రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగంలో మూడు రోజులపాటు నిర్వహించే వర్క్ షాప్ మంగళవారం ప్రారంభమైంది. ఇంట్రడక్షన్ టు ఐఓటీ అండ్ ఎంబెడెడ్ సిస్టమ్స్ అను పేరిట ప్రారంభమైన ఈ వర్క్ షాప్ కు డాక్టర్ కెబీసీ గణేష్ , సీఈఓ, ఫౌండర్, ప్రింటి త్రీడీ టెక్నాలజీస్ వారు రీసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ట్రాఫిక్ సిగ్నల్ సిస్టమ్స్, టోల్ గేటు, బ్లూ టూత్ కంట్రోల్ రోబోట్స్, స్పీడ్ కంట్రోల్ ఆఫ్ రోబోట్స్ అను అంశాలపై బిటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం పద్మలలిత, కార్యక్రమ కో-ఆర్డినేటర్లు డాక్టర్ కె ధనుంజయబాబు, పీ సురేష్ బాబు, ఎల్ బయారెడ్డి, టి అరుణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సమన్వయంతో ముందుకు వెళ్దాం : కొణతాల రామకృష్ణ

(అనకాపల్లి.మార్చి19,తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంటు కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి శ్రీ కొణతాల రామకృష్ణకు పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తల పరిచయ కార్యక్రమాన్ని పార్లమెంట్ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొలిశెట్టి శ్రీనివాసరావు కోట్ని రామకృష్ణ బోడి వెంకటరావు కుప్పిలి జగన్ మాధంశెట్టి నీలాబాబు పొలిమేర నాయుడు పాల్గొని ప్రసంగించారు.రామకృష్ణ మాట్లాడుతూ బూత్ కమిటీలతో సమావేశం నిర్వహించి దానికి అనుగుణంగా వార్డుల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. ప్రతి వార్డ్ లో మూడు పార్టీల తరపున సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటికి పర్యవేక్షణ మెయిన్ కమిటీ నియోజకవర్గ స్థాయిలో ఉంటుందని వాటికి అనుగుణంగానే మూడు పార్టీల శ్రేణులు ముందుకు వెళ్లాలని రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో కొణతాల రత్నకుమారి మల్ల శ్రీరాములు ఆడారి జగన్నాథరావు మారిశెట్టి శంకర్రావు బొడ్డేడ మురళి మల్ల గణేష్ శంకర్ల పద్మలత దాడి అప్పారావు కర్రి మల్లేశ్వరరావు సాలాపు నాయుడు విల్లూరి రమణబాబు కాండ్రేగుల రవీంద్ర బుద్ధ భువనేశ్వరరావు గుడాల సత్యనారాయణ పూడి త్రినాథ్ వెదుల సూర్యప్రభ దొడ్డి జగదీష్ దూలం ప్రసాద్ రేబాక



ఈశ్వర అప్పారావు బత్తుల శ్రీనివాసరావు బుద్ధ ఈశ్వరరావు పీలా శ్యామ్ పెనుమత్స సాయిరాజ్ పిల్లా తారకేశ్వరరావు బర్నికాన శ్రీనివాసరావు ఎల్లంకి సత్తిబాబు ఎర్రంశెట్టి వెంకటి కోట్ని నాగమణి దాడి వేణు కోట్ని రాంబాబు అయిత అప్పలనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయలు దాటిన నగదు లావాదేవీలపై బ్యాంక్ అధికారులు నివేదిక ఇవ్వాలి..

## కలెక్టర్ హరి నారాయణన్



నెల్లూరు మార్చి 19(తరణం బ్యూరో )జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో లక్ష రూపాయలు దాటిన నగదు లావాదేవీలపై బ్యాంక్ అధికారులు నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నారాయణన్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల సందర్భంగా బ్యాంకు అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో




రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేసిన నాటినుండి తరచుగా వారి ఖాతాలను పరిశీలించాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీల అభ్యర్థులకు కొత్త బ్యాంక్ ఖాతాలను ప్రారంభించాలన్నారు. అలాగే 10 లక్షల రూపాయలపై బ్యాంకుల్లో జరిగిన లావాదేవీలపై జిల్లా ఎన్నికల అధికారికి నివేదికలు ఇవ్వాలన్నారు.ఒకే ఖాతా నుండి పలుసార్లు నగదు లావాదేవీలు జరిగిన ఖాతాలను పరిశీలించాలన్నారు. బ్యాంకుల నుండి ఏ.టీ.ఎం కు రవాణా చేసే నగదు వాహనాల కు క్యూఆర్ కోడ్ ఇవ్వాలన్నారు. అనుమానస్పద లావాదేవిలపై బ్యాంకు అధికారులు ప్రతిరోజు నివేదిక ఇవ్వాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రదీప్, ఎన్నికల ఖర్చు మానిటరింగ్ నోడల్ ఆఫీసర్ విద్యాసాగర్, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానమే ఉద్యోగులకు ప్రయోజనం

## యుటిఎఫ్

కడప మార్చి 19 (తరణం విలేకరి)ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు సిపిఎస్ జిపిఎస్ పెన్షన్ విధానాల కన్నా పాత పెన్షన్ విధానమే ప్రయోజనం కరమైనదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు.మంగళవారం సాయంత్రం కడప కలెక్టరేట్ లోని సిపిఎస్ ఉద్యోగుల ను కలిసి సిపిఎస్ జిపిఎస్ పెన్షన్ విధానాల వల్ల కలిగే నష్టాలను తెలియపరిచే బుక్లెట్లను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి 30 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ సేవలో పని చేసినప్పటికీ పదవీ విరమణ పొందిన అనంతరం భరోసాను కల్పించే పెన్షన్ విధానం లేకపోవడం వలన వృద్ధాప్య జీవితం ఒడిదుడుకులకు గురయ్యాయ్యే ప్రమాదం ఉందని, ప్రస్తుతం ఉన్న సిపిఎస్ జిపిఎస్ పెన్షన్ విధానాలు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఏమాత్రం ప్రయోజకరం కాదని పాత పెన్షన్ విధానమే అన్ని విధాల ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ప్రతి ఒక్కరూ వివిధ రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఉద్యోగ ఉపాధ్యాయుల చిరకాల వాంఛ అయిన పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి,అమలుపరిచే రాజకీయ పార్టీల వెంట ఉద్యోగ ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు.కార్యక్రమంలో




జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శి సివి రమణ, ఏజాస్ అహమ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శాఖకార్మికులు అప్కోస్ లో చేర్చాలి:

## సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ

(అనకాపల్లి.మార్చి19,తరణం ప్రతినిధి)మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికుల మాదిరిగా వైద్య శాఖ లో పని చేస్తున్న కార్మికులు అప్కోస్ లో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కోనలక్ష్మణ డిమాండ్ చేశారుమంగళవారం స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రి లో ఆర్ ఎమ్ వో లక్ష్మణరావు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్ట ప్రకారం ప్రతి నెలా 7వ తేదీలోపు శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ సిబ్బందికి 549 ప్రకారం రూ.16000/-వేలు చెల్లించాల్సి ఉంది. కానీ శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ సిబ్బందికి అనకాపల్లి జిల్లాలో ప్రభుత్వం ఆసుపత్రి లో ఒక్కక్క చోట ఒక్కక్క విదంగా జీతాలు మాత్రమే చెల్లిస్తున్నారు.కాంట్రాక్ట్ ర్ ప్రతి నెల జీతాలు సక్రమంగా చెల్లించపోవడం వల్ల కార్మికులు ఒక్క నెల జీతాలు కోల్పోయి పరిస్థితి వస్తుంది.సెక్యూరిటీ సిబ్బందికి జీవో ప్రకారం రూ. 12688 లు కనీస వేతనం చెల్లించాల్సి న ఉన్నా ఎక్కడ అములు చేయలేదు .కాంట్రాక్ట్ ర్ ఒప్పందం ప్రకారంఆసుపత్రి పడకలకు సరిపడా శానిటేషన్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు,సంఘం గౌ రవ అధ్యక్షులు ఎల్.వి.రమణ మాట్లాడుతూ కార్మికరాజ్య భీమా చెల్లింపులు సక్రమంగా నిర్వహించి కార్మికునికి చేరువలో భీమా వైద్య సౌకర్యం కల్పించి. గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,చట్ట ప్రకారం కనీస సౌకర్యాలైన నియామక ఉత్తర్వులు ఇవ్వాలి.4



వారాంతపు విశ్రాంతి దినములు,8 జాతీయ, పండుగ సెలవులతోపాటు 15 సంపాదిత సెలవులు మంజూరుచెయ్యాలి. సంవత్సరానికి 2 జతల యూనిఫారం ఇవ్వాలి.6 నెలలకోసారి ఆరోగ్య భద్రత పరీక్షలు నిర్వహించాలని కోరారు కార్యక్రమంలో సోమద ల సంతోష్, నూకరాజు, దువ్వాడ కాశి కుంచా చంద్రకళా,కుమారి, సుధీర్, సన్యాసి రావు,అడవి రాజు, వెంకట లక్ష్మి,సత్యవతి, ఈశ్వర్ రావు, వర లక్ష్మి, దేవి, ఉ మా,పాల్గొన్నారు.

# ఎన్జీవోలతో సమన్వయ సమావేశం

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్ బాబా ఫక్రుద్దీన్





కడప, మార్చి 19 (తరణం ప్రతినిధి ) కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్ బాబా ఫక్రుద్దీన్ న్యాయ సేవా సదన్ కడప నందు "ఎన్జీవోలతో సమన్వయ సమావేశం" నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూవిభిన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివిధ సమూహాలకు అందేలా ఎంజివోలు అవేర్నెస్ కలిగించాలి అన్నారు. వివిధ ఎన్జీవోలు వారి యొక్క ఆక్టివిటీస్ అడిగి తెలుసుకున్నారు, ఎన్జీవోల పాత్ర సమాజంలో కీలకము, ఎన్జీవోలు అన్ని వర్గాల పట్ల అవేర్నెస్ కలిగించి ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం గురించి వివరించారు,

ఉచిత న్యాయ సహాయం, లోకాయుక్త, గురించి వివరించారు, ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకుని రావచ్చును అన్నారు.ఈ కార్యక్రమంలో కడప చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి హరిబాబు, కడప డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం శాంత, ఎన్జీవోలు పాల్గొన్నారు.

# మండ్లి సుబ్బమ్మ నేత్రదానం





పులివెందుల మార్చి 19 ( తరణం ప్రతినిధి)పులివెందుల పట్టణం ప్రశాంతి నగర్ కి చెందిన మండ్లి సుబ్బమ్మ (80 సంవత్సరాలు) మంగళవారం మరణించడం తో ఆమె మనవడు కాశీ విశ్వనాథ్, మనవరాలు పార్వతమ్మ,నాగ మల్లీశ్వరి, లక్ష్మీదేవి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలసిపోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వంతో బాధ పడుతున్న అంధులకు చూపు ఇచ్చి మరణం తరువాత కూడా ఈ లోకాన్ని చూసే గొప్ప కార్యం ఈ నేత్రదానం అని కావున కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన వెంటనే కుటుంబ సభ్యులు 9966509364 లేదా 6093204537 లకు సమాచారం అందిస్తే నేత్రదానం చేసి అంధరహిత సమాజం కోసం కృషి చేసిన వారవుతారన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులను బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమాలని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నాం

### సి విజిల్ యాప్ లో వచ్చే పిర్యాదులపై తక్షణం స్పందించాలి
### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్



అన్నమయ్య మార్చి 19( తరణం బ్యూరో)ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమాలని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. మంగళవారం విజయవాడలోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయిన ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, వాణిజ్య స్థలాల్లో రాజకీయ ప్రకటనలు, గోడ రాతలు, జెండాలు, పోస్టర్లు, పెద్ద పెద్ద హోర్డింగ్స్, కటౌట్స్ తొలగింపులకు తీసుకోవాల్సిన చర్యలు, స్టాటిక్ సర్వైవలెన్స్ టీంల పనితీరు, పోలింగ్ పర్సన్స్ రాండమైజేషన్, డ్రై రన్ మరియు ప్రథమ శిక్షణ, ఈవీఎంల మొదటి, రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ, సి విజిల్ యాప్ ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలలో జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు అంశాలలో దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణరావు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాల్లో మరియు వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టరులు, బ్యానర్లను అనుమతించవద్దని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో వున్నందున నూతన అనుమతులను ఏమాత్రం ఇవ్వరాదన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు అధికారులతో మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని బోర్డర్ చెక్ పోస్ట్ ల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా తగు పర్యవేక్షణ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలుపరచడం, ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టంను విస్తృత స్థాయిలో వినియోగించాలని చెప్పారు. సి విజిల్ ద్వారా అందే ఫిర్యాదులపై తక్షణం స్పందించి సకాలంలో పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు హాస్పిటల్ లో వైద్యులు, స్టాఫ్ నర్సుల వివరాలు నమోదు చేయాలి

### -జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు

కడప మార్చి 19 (తరణం బ్యూరో)రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏ.బి.డి.ఎం) కార్యక్రమంలో భాగంగా కడప జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు, క్లినిక్ లు, ల్యాబ్ లు , స్కానింగ్ కేంద్రాలలో పనిచేసే వైద్యులు , స్టాఫ్ నర్స్ బీఎస్సీ నర్సింగ్ ల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని వై.ఎస్.ఆర్ కడప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు (ఏ బి డి యం) లో తప్పక రిజిస్టర్ చేయించుకోవలయునని అన్నారు.

# నారాయణతోనే నెల్లూరు అభివృద్ధి సాధ్యం..

### వైసిపి పాలనలో అష్టకష్టాలు పాలైన ప్రజలు
### మాజీ మంత్రి డాక్టర్ నారాయణ కుమార్తె షరిణి..



నెల్లూరు మార్చి 19(తరణం బ్యూరో )నెల్లూరు సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటేసి నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు షరిణి కోరారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్ రేబాల వారి వీధిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. డివిజన్లో పర్యటిస్తూ సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలంటే వైసీపీ అరాచకపాలనకు స్వస్తి చెప్పాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో డాక్టర్ పొంగూరు నారాయణను గెలిపించుకుని నెల్లూరును అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పొంగూరు షరిణి మాట్లాడుతూ.. తమ పర్యటనలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజల కష్టాలను, సమస్యలను తెలుసుకుంటున్నామని తెలిపారు. టీడీపీ ప్రభుత్వపాలనకు... వైసీపీ అరాచకపరిపాలన విధానానికి మధ్య తేడాను గుర్తించాలని ప్రజలను ఆమె కోరారు. నెక్లెస్‌రోడ్డును, స్వర్ణాలచెరువును, నగరంలోని పార్కులన్నింటిని అభివృద్ధి చేసింది నారాయణ మంత్రిగా ఉన్న సమయంలోనేనని చెప్పారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సిస్టమ్ ద్వారా నెల్లూరు రూపురేఖలు మార్చాలని ఆయన ఆలోచించారన్నారు. పూరింటి నుంచి వచ్చిన నారాయణకు పేదల కష్టాలు తెలుసని, అందుకే నిరుపేదలకు ఇంటి కలను సాకారం చేయాలని ఆకాంక్షించి వేల ఇళ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఎందుకు వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో నిరుపేదలకు ఇళ్లు పంపిణీ చేయలేదని ఆమె ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వపాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే అది విజన్ ఉన్న నారాయణ వల్లే సాధ్యమవుతుందని షరిణి ఘంటాపథంగా చెప్పారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి నారాయణను గెలిపించుకుని నెల్లూరును అభివృద్ధి చేసుకుందామని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే సువర్ణ పాలన

### కడప అసెంబ్లీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవిరెడ్డి



కడప మార్చి 19 (తరణంవిలేకరి) రాష్ట్రంలో సువర్ణ పాలన చంద్రబాబులోనే సాధ్యమవుతుందని కడవ అసెంబ్లీ టిడీపీ అభ్యర్థిఆర్.మాధవిరెడ్డి పేర్కొన్నాడు. కడప నగరంలోని 37వ డివిజన్లో సాయి. పేటలో గంగమ్మ గుడి దగ్గర నుంచి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో సూధవిరెడ్డి పాల్గొని ఇంటింటికి కరపత్రాలు పంపిణీ దేశాడు. ఈ సందర్భంగా మాధవిరెడ్డి సూట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి మూడు ఉచిత సిలిండర్లు, మహిళలకు ఉ చిత బస్సు ప్రయాణం, ప్రతి మహిళకు సంవత్సరానికి రూ.15 వేలు, ప్రతి విద్యార్థికి నెలకు 1500 అలాగే ప్రతి నిరుద్యోగ యువతకు నెలకు రూ.నె వేలు చొప్పున ఇస్తారని తెలిపారు అంతేశాకుండా యువగళం కింద 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. రైతుకు సంవత్సరానికి రూ.20వేలు, కౌలు రైతులకు కూడా అందిస్తారని చెప్పారు. రైతులకు ఉచిత మెంటుకొనసాగిస్తారని, ప్రతి ఒక్కరికి తాగునీటి కుళాయి అందిస్తారని, పూర్ ఓటు రిడ్ కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులు భవిష్యత్తులో పై చదువులకు విదేశాలకు వెళ్లే దానికి కూడా కృషి చేస్తారని పై ఆమె తెలిపారు. వైసీపీ పాలనలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని అన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దెంచాలంటే దూరదృష్టి కలిగిన నేత రాష్ట్రానికి ఎంతో ఆపమని అలాంటి నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం ప్రజలపై ఎంతైనా ఉందన్నారు. వైసీపీ పాలనలో అవినీతి, ఆరావకాలు పెరిగిపోయాయని అన్నారు. అన్ని వర్ణాంపై దాయలు వేస్తుభయభ్రాంతులకు జ్ఞ గురిచేస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో అన్నివ్యవస్థలు పాలనవరంగా నిర్వీర్యం అయ్యాయని కేవలం అధికార పార్టీ నేతలు వైసీపీ ప్రభుత్వంలో సొంత లబ్ది కోసం ప్రకృతి వనరులను, ప్రజాధనాన్ని లూటి చేస్తున్నారని, ఋనప్పటికీ బాధ్యతగల అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లువ్యవహంస్తూమ్రజా స్వామ్య విలువలకు, ప్రజా పాలనకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో అవినీతి అక్రమాలను ప్రోత్సహించిన ఏ ఒక్క అధికారిని వదిలే ప్రసక్తి ఉండదని చట్టపరంగా ప్రసజాస్వామ వద్దతిలో అలాంటి ఆశ్రమార్కులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో ఎవరిని ఉ పేక్షించేది లేదన్నారు. ప్రజాసంక్షేమం కోసమే జనసేన, బీజేపీ, టీడీపీ పార్టీల సంకీర్ణ కూటమి ఏర్పడి రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలనను కొనసాగించాలన్న ధ్యేయంతో ముందుకు రావడం బరుగుతోందన్నాడు. కావున ప్రజలు విజ్ఞతతో ఆలోచించాల న్నారు. సంక్షేమ పాలనకోసం చంద్రబాబును ముఖ్యమంత్రిని నేనుతునేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపిం చాలని కోరాడు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు. అస్సర్ఖాన్, పోలా బ్రదర్స్ కోలా బ్రవర్స్, 37వ డివిజన్ ఇన్ఛార్జ్ యువరాజు. క్లస్టర్ ఇంచార్జ్ ఆర్‌ఎ. సుబ్బారెడ్డి. కోలా బ్రదర్స్ జీవన్ కుమార్, నగర మహిళా అధ్యక్షురాలు సునీత, టీడీపీ నగర వైస్ ప్రెసిడెంట్ పార్వతమ్మ ఆర్కే సూబుల్లాఖాన్, శివ డివిజన్ ఇన్ఛార్జి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# చెత్త కుప్పలో జర్నలిస్టుల హౌస్ సైట్స్ ఫైల్..!

### అవాక్కయిన జర్నలిస్టులు..

కడప మార్చి 19 (తరణం విలేకరి)ఇటీవల అర్హులైన జర్నలిస్టులందరికీ 3 సెంట్ల స్థలం ఇచ్చేందుకు జీవో జారీ చేసిన జగన్ సర్కార్..అర్హులనుగుర్తించేందుకు జిల్లా కమిటీలను ఏర్పాటు చేసిన ప్రభుత్వంజిల్లా ఇంచార్జ్ మంత్రి చైర్ పర్సన్ గా కమిటీ ఏర్పాటు..చాలా జిల్లాల్లో సమావేశమైన అర్హులైన జర్నలిస్టులను గుర్తించి తీర్మానాలు చేసిన కమిటీలుకమిటీలు ఎంపిక చేసిన జర్నలిస్టులకు కొనసాగుతున్న నివేశన స్థలాల ఎంపిక ప్రక్రియఈ క్రమంలో కృష్ణాజిల్లాలోనూ సమావేశమైన కమిటీ..మచిలీపట్నంకు సంబంధించి 40 మందికి నివేశన స్థలాలకు ఇవ్వాలని తీర్మానం..తీర్మానం చేసిన ఒర్జినల్ కాపీలు ఆఫీసులో ఉండకుండా చెత్త కుప్పలో దర్శనమివ్వటంతో అవాక్కయిన జర్నలిస్టులుచెత్త కుప్పలో చించిపడేసిన తీర్మాన కాపీలను సేకరించిన ఓ జర్నలిస్టు..ఆ తీర్మాన కాపీలో సాక్షాత్తు జిల్లా ఇంచార్జ్ మంత్రితో పాటు కమిటీ సభ్యుల సంతకాలు ఉండటం మరింత విస్మయానికి గురి చేసింది..అసలు ఈ తీర్మాన కాపీలు చెత్త కుప్పలో ఎవరు చించి పడేశారు..!? ఆ అవసరం ఎవరికి వచ్చింది..!?సమాచార శాఖ కార్యాలయంలో గోప్యంగా ఉండాల్సిన అత్యంత విలువైన ఫైల్ ఇలా చెత్త కుప్పలో పడేయడం వెనుక ఎవరి హస్తం ఉంది...!?దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్న జర్నలిస్టులు..ఈ ఘటనపై సీరియస్ గా స్పందించిన జిల్లా కలెక్టర్ పి రాజాబాబువిచారణకు ఆదేశించిన కలెక్టర్..విచారణ అధికారిగా జాయింట్ కలెక్టర్ నినియమించిన కలెక్టర్ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.